మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 38 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



# నేడు నాలుగోదశ ఎన్నికలకు నోటిఫికేషన్

## నేటి నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

- ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ నోటిఫికేషన్
- 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ
- 26న నామినేషన్ల పరిశీలన..29న ఉపసంహారణ
- మే 13న నాలుగోదశలో పోలింగ్ నిర్వహణ

న్యూఢిల్లీ/ హైదరాబాద్, (ప్రజా మంటలు): దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు సమయం ఆసన్నమైంది. మొత్తం 7 దశలలో దేశంలోని అన్ని లోక్‌సభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం పోలింగ్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తోంది. మార్చి 16న సీఈసీ రాజీవ్ కుమార్ సార్వత్రిక ఎన్నికలు 2024 షెడ్యూల్ విడుదల చేయగా.. దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని విధాలుగా ఈసీ ఏర్పాట్లు చేస్తోంది. ఏప్రిల్ 19న తొలి దశ పోలింగ్ జరగనుంది. లోక్‌సభ ఎన్నికలకుగానూ ఇదివరకే మూడు దశల ఎన్నికల నోటిఫికేషన్లు ఇసి విడుదల చేసింది. 18న నాలుగో దశ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ఇసి ఏర్పాట్లు చేస్తోంది. నాల్గవ దశలో 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 96 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ (25 స్థానాలు), తెలంగాణ (17), బిహార్ (5), ఝార్ఖండ్ (4), మధ్యప్రదేశ్ (8), మహారాష్ట్ర (11), ఒడిశా (4), ఉత్తర్ ప్రదేశ్ (13), పశ్చిమ బెంగాల్ (8), జమ్మూకాశ్మీర్ (1). గురువారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎన్నికలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానుంది. అదే రోజు నుంచి అంటే 18 నుంచే అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఏప్రిల్ 25 వరకూ నామినేషన్లు దాఖలుకు గడువు ఇచ్చారు. ఈ 26న నామినేషన్ల పరిశీలన చేపడతారు. చివరికి ఈ నెల 29న నామినేషన్ల ఉప సంహారణతో ఈ పక్రియ పూర్తి అవుతుంది. నాలుగో దశలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలలో మే 13న ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్ సభ




స్థానాలకు, తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలతో పాటు ఖాళీ అయిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానానికి ఇదే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4 న ఓట్లు లెక్కించి, విజేతల్ని ఇసి ప్రకటించనుంది. ఈ క్రమంలో గురువారం ఏపీ, తెలంగాణ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. అదేరోజు నామినేషన్ల పక్రియ ప్రారంభం కానుంది. నామినేషన్లు దాఖలుకు తుది గడువు – ఏప్రిల్ 25. ఃనామినేషన్ల పరిశీలన – ఏప్రిల్ 26, నామినేషన్ల ఉప సంహారణ – ఏప్రిల్ 29, ఏపీ, తెలంగాణలో మిగతా 2లో..



## భద్రాద్రిలో కళ్యాణం ..కమనీయం

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

- ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించిన సిఎస్
- హాజరైన మంత్రులు భట్టి, పొంగులేటి, పలువురు విఐపిలు
- కళ్యాణోత్సవానికి బారీగా తరలివచ్చిన భక్తులు
- నేడు స్వామివారి పట్టాభిషేక మహోత్సవం

2లో..

## అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కరణ

- బాలరాముడి నుదిటిపై సూర్య తిలకం
- బాల రాముడికి దివ్య అభిషేకం నిర్వహణ
- దేశవిదేశాల నుంచి పోటెత్తిన భక్తులు



2లో..



## అవినీతికి ఛాంపియన్ ప్రధాని మోడీ

- ఎలక్‌ఓటరల్ బాండ్లే ఇందుకు నిదర్శనం
- ఘాటు విమర్శలు చేసిన రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,ఏప్రిల్17 (ప్రజా మంటలు): ప్రధాని నరేంద్ర మోదీ అవినీతికి ఛాంపియన్ అని కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్ గాంధీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రద్దు చేసిన ఎలక్టోరల్ బాండ్ల పథకంపై ప్రధాని మోదీ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందించిన రాహుల్ గాంధీ,ఇది ప్రపంచంలోనే అతిపెద్ద దోపిడీ పథకం అని ఆరోపించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌తో కలిసి రాహుల్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రధాని మోదీ ఇచ్చిన ఇంటర్వ్యూ స్క్రిప్ట్ అని విమర్శించారు. పారదర్శకత కోసం ఎన్నికల బాండ్లను తీసుకొచ్చామని ప్రధాని మోదీ చెప్పారు. అదే నిజమైతే ఆ వ్యవస్థను సుప్రీంకోర్టు ఎందుకు రద్దు చేసిందని ప్రశ్నించారు. 'ఇది ప్రపంచంలోనే అతిపెద్ద దోపిడీ పథకం. దేశంలోని వ్యాపారవేత్తలందరూ మిగతా 2లో..

## కాంగ్రెస్‌ను టచ్ చేస్తే బిఆర్ఎస్ పునాదులు ఖతం

- సిఎంను పట్టుకుని లిల్లీ పుట్ అంటారా
- ఏడాదిలోనే కూలుతుందిన వ్యాఖ్యానిస్తారా
- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి



నల్గొండ,ఏప్రిల్17 (ప్రజా మంటలు): లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు ఒక్క సీటు కూడా రాదని.. వస్తే తాను దేనికైనా సిద్ధమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మిగతా 2లో..

## 9 మంది మావోయిస్టు మృతులు గుర్తింపు

### తెలంగాణ క్యాడర్‌కు చెందినవారిగా అధికారుల వెల్లడి



రాయ్‌పూర్ (ప్రజా మంటలు): ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీటియా పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 29 మంది మావోయిస్టులు మృతిచెందినట్టుగా ప్రకటించిన అధికారులు అందులో 9 మందిని గుర్తించినట్టు వెల్లడించారు. కాల్పుల అనంతరం ఘటనా స్థలంలో 29 మంది మావోయిస్టుల డెడ్ బాడీలను పోలీసులు గుర్తించగా.. మృతుల్లో తెలంగాణ క్యాడర్‌కు చెందిన కమాండర్


## సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

### కెసిఆర్‌కు ఇసి నోటీసులు జారీ



హైదరాబాద్,ఏప్రిల్17 (ప్రజా మంటలు): సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కారణంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్‌కు ఎన్నికల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఈ మేరకు నోటీసులు ఇచ్చింది. సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలపై నోటిసులు జారీ చేసింది. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నోటీసులు ఇచ్చింది. గురువారం 18వ తేదీ లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. గురువారం ఉదయం 11 గంటలలోగా కేసీఆర్ వివరణ ఇవ్వాల్సి ఉంది. ఈ మేరకు బుధవారం ఈసీ నోటీసులు ఇచ్చింది. సిరిసిల్ల సభలో సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కేసీఆర్‌పై కాంగ్రెస్ నేత నిరంజన్ రెడ్డి ఎన్నికల కమిషన్‌కు మిగతా 2లో..

## ప్రజా నాడి




## రాష్ట్రంలో పెరుగనున్న ఉష్ణోగ్రతలు

- వడగాలులు వీచే అవకాశం ఉంది
- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

హైదరాబాద్,ఏప్రిల్17 (ప్రజా మంటలు): తెలంగాణ రాష్ట్రంలో కింది స్థాయి గాలులు దక్షిణ, ఆగ్నేయ దిశ నుంచి వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. 2 రోజులు తెలంగాణ రాష్టంలో కొన్ని జిల్లాలలో అక్కడ అక్కడ గరిష్ట ఉష్ణోగ్రత్తలు క్రమేణా 2 నుంచి 3 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో అక్కడక్కడ వడగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేశారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ వేడిగాలులు వీచే అవకాశం ఉంది. ఈ ప్రాంతాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేశారు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 40 డిగ్రీలు, 27 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 6 నుంచి 8 కిలో మీటర్ల వేగంతో నైరుతి దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 39.1 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 27.1 డిగ్రీలుగా నమోదైంది. 39 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. రాయలసీమ మీద ఉన్న ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 1.5 కిలో మీటర్ల ఎత్తులో ఉంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణలో దక్షిణ దిశగా గాలులు వీస్తున్నాయి. ఈ వాతావరణ ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్ర, యానం ప్రాంతాల్లో వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడవచ్చు. దక్షిణ కోస్తాంధ్రలో వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉంది. రాయలసీమలోనూ వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. వడగాలులు రాయలసీమలో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. తెలంగాణలో రాగల మూడురోజుల్లో పలు చోట్ల వడగాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. రెండు మూడు డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగే అవకాశాలున్నాయని చెప్పింది. అదే సమయంలో పలుచోట్ల




తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. 17న మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహమూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ వడగాలులు వీస్తాయని తెలిపింది. 18న ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో? 19న ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలో వడగాల్పులు వీస్తాయని చెప్పింది. 20న రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడ వానలుపడుతాయని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

మొదటి పేజీ తరువాయి

# భద్రాద్రిలో కళ్యాణం ..కమనీయం
## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం



భద్రాచలం,ఏప్రిల్17 (ప్రజా మంటలు): భద్రాద్రిలో శ్రీరామనవమి శోభ సంతరించుకుంది. శ్రీరామ నవమి భద్రాచల క్షేత్రంలో బుధవారం సీతారాముల కల్యాణం నేత్రపర్వంగా సాగింది. కళ్యాణోత్సవానికి భక్తుల బారీగా హాజరయ్యారు. భద్రాచల పుణ్యక్షేత్రంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. శుభ మూహూర్త సమయాన సీతమ్మ మెడలో రామయ్య పుస్తె కట్టడంతో కళ్యాణ క్రతువు పూర్తయ్యింది. మిథులా స్టేడియంలోని మండపంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఉదయం రామాలయంలో మూలవరులకు మొదట కళ్యాణం జరిగింది. ఆపై ఉత్సవమూర్తులను ఆలయం నుంచి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా మిథులా కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించారు. ఉదయం 10:30 గంటలకు కళ్యాణోత్సవం ప్రారంభం అవగా.. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యలకు రుత్వికులు జీలకర్ర బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. తరువాత తలంబ్రాల కార్యక్రమం జరిగింది. అనంతరం జరిగే కార్యక్రమాలను అర్చకులు సంప్రదాయ బద్ధంగా పూర్తి చేశారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామిఅమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పట్టువస్త్రాలను సమర్పించారు. కల్యాణం సందర్భంగా సీతారామచంద్రస్వామి వారలకు ప్రభుత్వం తరపున రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం తెల్లవారు జామునే ఆలయ ద్వారాలను తెరిచి అర్చకులు.. రామయ్యకు సుప్రభాత సేవ జరిపారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు, మంగళ శాసనం, అభిషేకం ఆ తర్వాత ధ్రువమూర్తులకు కల్యాణం నిర్వహించారు. తర్వాత కల్యాణ మూర్తులను పల్లకీలో ఉంచి మంగళవాయిద్యాల మధ్య మిథిలా మైదానంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేశారు. రజత సింహాసనంపై సీతారామచంద్ర స్వాములను ఆసీనులను చేశారు. తిరువారాధన, విశ్వక్సేన పూజ, పుణ్యహావచనం నిర్వహించి మండప శుద్ధి చేశారు. 'యుంజానహః ప్రథమం' అనే మంత్రాని పఠిస్తూ వేద పండితులు ప్రజా సంపతర్థ్యం 'శ్రీయం ఉద్వాః హిష్షే' అన్న సంకల్పంతో స్వామి వారికి ఎదురుగా సీతమ్మను కూర్చోబెట్టి కన్యావరణలు జరిపారు. మోక్షబంధం, ప్రతిసర బంధనం, ద్వితీయ సువర్ణ యజ్ఞోపవీత ధారణ గావించారు. వధూవరుల వంశ గోత్రాలకు సంబంధించి ప్రవరలు వినిపించారు. అనంతరం ఆశీర్వచనం, పాద ప్రక్షాళన, పుష్పొదక స్నానం జరిపి వరపూజ కార్యక్రం జరిపారు. కల్యాణం సందర్భంగా సంప్రదాయబద్ధంగా భక్తరామదాసు చేయించిన పచ్చల పతకం, చింతాకు పతకం, కలికితురాయి, రామమాడ తదితర ఆభరణాలను రామయ్యకు, సీతమ్మకు, లక్ష్మణ స్వామికి ధరింపజేశారు.

అర్చక స్వాములు స్వామి వారికి నూతన వస్త్రాలను అలంకరించారు. అభిజిత్ లగ్నం సమయంలో సీతారాముల ఉత్సవమూర్తుల శిరసుపై జీలకర్రబెల్లం ఉంచి.. అనంతరం భక్తరామదాసు చేయించిన మంగళ సూత్రాలతో సూత్రధారణ, తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు. కల్యాణ వేడుకలో వేలాది మంది భక్తులు

వీక్షించి పరవశించి పోయారు. కల్యాణం జరిగిన మిథిలా మైదానంతో ఆలయ పరిసరాలన్నీ రామనామ స్మరణతో మార్మోగాయి.

కల్యాణోత్సవంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహా, హైకోర్ట్ జడ్జి భీమపాక నగేష్రా రామయ్య కల్యాణాన్ని వీక్షించారు. కల్యాణ వేడుక సందర్భంగా మిథిలా స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం పట్టాభిషేక కార్యక్రమం జరుగనున్నది. కళ్యాణోత్సవారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు, రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, మంత్రి కొండా సురేఖ, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు దంపతులు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు హాజరయ్యారు. అలాగే సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నర్సింహా, హైకోర్ట్ జడ్జి భీమపాక నగేష్రా కళ్యాణంలో పాల్గొన్నారు. రామయ్య కళ్యాణాన్ని కనులారా వీక్షించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీరామనామస్మరణతో మిథులా స్టేడియం మారుమ్రోగింది. భక్తులంతా శ్రీరాముడి కళ్యాణాన్ని వీక్షిస్తూ పరవశించి పోయారు. సీతారామచంద్రుల కళ్యాణం కోసం మిథిలా కళ్యాణ మండపం లో 24 సెక్టార్స్ ఏర్పాటు చేశారు. 31 వేల మంది భక్తులు కళ్యాణం వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. అలాగే 1800 మంది పోలీసులు బందోబస్తు విధుల్లో ఉన్నారు. కాగా.. కళ్యాణోత్సవం సందర్భంగా మిథులా స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ వేడుక కోసం ఆలయాన్ని అందంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణం మొత్తం విద్యుత్ దీపాలతో కళకళ లాడుతోంది. గురువారం శ్రీ రామ పట్టాభిషేకం జరుగనుంది.


# నేడు నాలుగోదశ ఎన్నికలకు నోటిఫికేషన్

ఎన్నికలు – మే 13న నిర్వహిస్తారు. తొలిదశలో ఏప్రిల్ 19న 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఎన్నికలు జరుగుతాయి. మొత్తం 102 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. 2వ దశ ఎన్నికలు– ఏప్రిల్ 26న నిర్వహించనున్నారు. అభ్యర్థుల నామినేషన్ల గడువు ఏప్రిల్ 4తో ముగిసింది. రెండవ దశలో 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 89 స్థానాల్లో ఎన్నికలు జరుగుతాయి. ఫేజ్ 3 ఎన్నికలు– మే 7న పోలింగ్.. కాగా, అభ్యర్థుల నామినేషన్ల గడువు ఏప్రిల్ 19తో ముగియనుంది. మూడో దశలో భాగంగా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 94 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. 4వ దశ ఎన్నికలు– మే 13న ఓటింగ్ జరగనుండగా.. అభ్యర్థుల నామినేషన్ల తుది గడువు ఏప్రిల్ 25తో ముగియనుంది. నాల్గవ దశలో 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 96 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. 5వ దశ ఎన్నికలు– మే 20న పోలింగ్ నిర్వహించనుంది. మే 3 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఐదవ దశలో 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 49 లోక్‌సభ స్థానాలకు పోలింగ్

6వ దశ ఎన్నికలు– మే 25న ఎన్నికలు ఉండగా.. మే 6తో అభ్యర్థుల నామినేషన్ల గడువు ముగియనుంది. ఆరవ దశలో 7 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 57 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు ఉంటాయి.

7వ దశ ఎన్నికలు– జూన్ 1న పోలింగ్ జరగాల్సి ఉండగా.. అభ్యర్థుల నామినేషన్ల గడువు మే 14తో ముగియనుంది. ఏడవ దశలో 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 57 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. జూన్ నాలుగున కౌటింగ్ చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

# అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కరణ



అయోధ్య,ఏప్రిల్17(ప్రజా మంటలు): ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య ఆలయంలో ఈసారి శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత తొలి నవమి ఇదే కావడంతో అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. స్వామి దర్శనం కోసం దేశవిదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై కన్పించిన 'సూర్య తిలకం తో భక్తజనం పరవశించి పోయింది. అధునాతన సాంకేతికత సాయంతో సూర్యకిరణాలు గర్భగుడి లోని రాముడి విగ్రహం నుదుటిపై తిలకం వలే 58 మిల్లీమీటర్ల పరిమాణంలో కొన్ని నిమిషాల పాటు ప్రసరించాయి. మూడో అంతస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు ప్రసరించేలా అయోధ్య ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఒక పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కన్పించింది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్(ఐఐఏ) శాస్త్రవేత్తలు, పరిశోధకుల సాయంతో కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ(సీబీఆర్ఐ) శాస్త్రవేత్తలు ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు.ప్రతి శ్రీరామ నవమి రోజున శ్రీరాముడి విగ్రహంపై ఈ తిలకం దిద్దేలా ఏర్పాట్లు చేశారు. అయితే, ఏటా సూర్య కిరణాలు అక్కడే ఎలా పడతాయి? వాతావరణంలో మార్పులు వస్తుంటాయి కదా? గ్రహాల పరిభ్రమణం, సమయం ఒకేలా ఉంటుందా? అన్న ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. ఈ సమస్యను అధిగమించేందుకు గడియారంలో ముల్లులు తిరిగేందుకు ఉపయోగించే పరిజ్ఞానం తరహాలో గేర్ టీత్ మెకానిజం వినియోగించారు. సూర్యకాంతిని గ్రహించే పరికరం వద్దే మరో పరికరం ఉంచారు. ఇది కాంతిని గ్రహించే అద్దాన్ని 365 రోజులు స్వల్పంగా కదుపుతూ ఉంటుంది. మళ్లీ నవమి రోజు వారు అనుకున్న చోటుకు తీసుకొస్తుంది. అంతకుముందే ఏటా శ్రీరామనవమి వచ్చే కాలాన్ని సెకన్లతో సహా లెక్కలు వేశారు. ఈ లెక్కల సాయంతో సూర్యకిరణాలు ప్రసరింపజేసే పరికరాలు, వ్యవస్థను రూపొందించారు. ఈ వ్యవస్థ 19 ఏళ్లు నిరాటంకంగా పనిచేస్తుంది. ఆ తర్వాత మరోసారి సమయాన్ని సరిచేయాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇకపోతే శ్రీరామనవమి వేడుకలతో ఆధ్యాత్మిక శోభతో అయోధ్య పరవశించింది. రామ్ లల్లా సూర్య తిలకం కార్యక్రమానికి ముందు ఆలయ అర్చకులు బాల రాముడికి దివ్య అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. రామనవమి సందర్భంగా తెల్లవారుజామునే ఆలయం తెలిచి భక్తులకు దర్శనానికి అనుమతి ఇచ్చారు. భక్తులు పోటెత్తడంతో అర్ధరాత్రి వరకు ఆలయం తెరిచే ఉంటుందని, మొత్తం 19 గంటల పాటు దర్శన ఏర్పాట్లు కల్పిస్తామని ఆలయ పూజారులు తెలిపారు. ఈ క్రమంలో తెల్లవారు జామున నిర్వహించిన అభిషేకం కార్యక్రమం వేద మంత్రోచ్ఛరణల నడుమ వైభవంగా జరిగింది. ఇందుకు సంబంధించిన చిత్రాలను ఆలయ అధికారులు ఎక్స్ లో పోస్ట్ చేశారు. మరోవైపు.. రామనవమి సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఐదు శతాబ్దాల నిరీక్షణ ఫలించి రామ మందిరంలో బాల రాముడిని పూజించే భాగ్యం లభించిందని ప్రధాని చెప్పారు. ఈ శుభ సందర్భంలో నా హృదయం భావోద్వేగం, కృతజ్ఞతతో నిండిపోయాయన్నారు. ఈ ఏడాది నేనూ, లక్షలాది మంది నా దేశ ప్రజలు అయోధ్యలో రామ్ మందిరాన్ని దర్శించుకున్నాం. ఈ జ్ఞాపకాలు ఇప్పటికీ నాలో శక్తిని నింపుతాయి అని ప్రధాని ట్వీట్ చేశారు.

# అవినీతికి ఛాంపియన్ ప్రధాని మోడీ

దీన్ని అర్థం చేసుకున్నారు. ప్రధానమంత్రి ఎంత స్పష్టత ఇవ్వాలనుకున్నా దాని వల్ల ఎటువంటి ఉపయోగం లేదు. ఎందుకంటే ప్రధాని అవినీతికి నాయకుడని దేశం మొత్తానికి తెలుసు' అని రాహుల్ గాంధీ రాహుల్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని ఈ ఏడాది ప్రారంభంలో సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ పథకంపై స్పందించిన మోదీ ప్రతిపక్షాలు అసత్యాలను ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. రాజకీయాల్లో నల్లధనాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఈ పథకాన్ని రూపొందించినట్లు ప్రధాని తెలిపారు. దర్యాప్తు సంస్థల ద్వారా ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసిన 16 కంపెనీలు ఇచ్చిన మొత్తం విరాళాలలో కేవలం 37 శాతం మాత్రమే బీజేపీకి, మిగతా 63 శాతం ప్రతిపక్ష పార్టీలకు చేరాయని మోదీ వివరించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేసేందుకు ఒకవైపు ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రయత్నిస్తున్నాయి. మరోవైపు ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయని రాహుల్ చెప్పారు. ఈ ఎన్నికలలో నిరుద్యోగం

అతిపెద్ద సమస్య కాగా రెండో సమస్యగా ద్రవ్యోల్బణం ఉందన్నారు. కానీ ఈ సమస్యలపై ప్రధాని గానీ, బీజేపీ గానీ మాట్లాడడం లేదని విమర్శించారు.

# సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు
## కెసిఆర్‌కు ఇసి నోటీసులు జారీ

ఫిర్యాదు చేయగా కేసీఆర్‌కు ఈసీ నోటీసులు జారీ చేసింది. గతసారి కూడా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతిపక్ష పార్టీలపై కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని అప్పట్లో ఈసీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఎలక్షన్ కమిషన్ సీరియస్ అయింది. కేసీఆర్, కేటీఆర్ కు కూడా నోటీసులు జారీ చేసింది. తాజాగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అనుచిత వ్యాఖ్యలతో అన్ని రాజకీయ పార్టీలు ముందుకు వెళుతుండడంతో ఈసీ సీరియస్‌గా ఉంది. ఈ నేపథ్యంలో సిరిసిల్లలో కేసీఆర్ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కాంగ్రెస్, సీఎం రేవంత్ రెడ్డిపై కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. గురువారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయనుంది. అభ్యర్థులు దరఖాస్తు చేసుకోడానికి ఏప్రిల్ 25 వరకు అవకాశముంది. మే 13న పోలింగ్... జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల నిర్వహణ కోసం ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. కాగా షెడ్యూల్ విడుదల అయిన నాటి నుంచి పోలీసులు దాదాపు రూ. వంద కోట్లకు పైగా నగదు సీజ్ చేశారు. ఇప్పటికే 17 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ, బీఆరెస్ పార్టీలు ప్రకటించాయి. అధికారి పార్టీ కాంగ్రెస్ 14 చోట్ల అభ్యర్థులను ఖరారు చేసింది.

# 9 మంది మావోయిస్టు మృతులు గుర్తింపు

శంకర్‌రావు, లలిత ఉన్నట్టుగా తెలిపారు. వారిలో శంకర్ స్వగ్రామం చల్లగరిగె, చిట్యాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాగా శంకర్ భార్య దాశ్వర్ సుమన అలియాస్ రజిత కూడా చనిపోయిన వారిలో ఉన్నారు. ఆమె సొంతూరు బజార్ హత్నూర్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాగా అధికారులు పేర్కొన్నారు. మృతుల్లో శంకర్ రావు (డీవీసీ సభ్యుడు నార్త్ బస్తర్ డివిజన్ మాస్ ఇంచార్జి), లలిత (డివిసి సభ్యురాలు, పర్తాపూర్ ఏరియా కమిటీ ఇంచార్జ్, జనతన సర్కార్ కోఆర్డినేటర్ ఇంచార్జ్), మాధవి (ఉత్తర బస్తర్ డివిజన్), జుగ్ని అలియాస్ మాల్తీ (పార్తాపూర్ ఏరియా కమిటీ), సుఖ్‌లాల్ (పార్తాపూర్ ఏరియా కమిటీ), శ్రీకాంత్ (పార్తాపూర్ ఏరియా కమిటీ), రూపి (ఫ్రాగ్ ఎల్ఓఎస్ కమాండర్), రామశిలా (ఉత్తర బస్తర్ డివిజన్), రంజితా పతి శంకర్ రావు (చత్తీస్‌గడ్)గా పోలీసులు వెల్లడించారు. కూంబింగ్‌కు వెళ్లిన బలగాల కోసం బ్యాకప్ టీమ్స్ పంపించామని, వాళ్లు తిరిగొచ్చాక పూర్తి వివరాలు అందిస్తామని బస్తర్ ఐజీ సుందర్ రాజ్, కాంకేర్ ఎస్పీ ఇంద్రకల్యాణ్ తెలిపారు.

# కాంగ్రెస్‌ను టచ్ చేస్తే బిఆర్‌ఎస్ పునాదులు ఖతం

తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని ఆ పార్టీ నేతలు చూస్తున్నారని ఆరోపించారు. తమను టచ్ చేస్తే బిఆర్ఎస్‌ను భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. నల్గొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం అవుతుందంటూ భారాస అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కోమటిరెడ్డి ఘాటుగా స్పందించారు. తమను టచ్ చేస్తే భారాసను పునాదులతో సహా పెకిలిస్తామని హెచ్చరించారు. మూడు నెలల్లో ఆ పార్టీ దుకాణం బంద్ అవుతుందని.. ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే వారికి మిగులుతారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, భాజపా మధ్యే పోటీ ఉంటుందని చెప్పారు. 12–13 సీట్లు తమ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌తో కేసీఆర్, కేటీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారు. వాళ్లిద్దరూ త్వరలో జైలుకు వెళ్లడం ఖాయం. చర్లపల్లి జైలులో డబుల్ బెడ్‌రూమ్ కట్టించి స్వాగతం పలుకుతాం అని మంత్రి వ్యాఖ్యానించారు. కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీని టచ్ చేస్తే హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ పునాదులు లేకుండా చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ 30 మంది ఎమ్మెల్యేలు వస్తామంటున్నా తాము వద్దంటున్నామన్నారు. కాంగ్రెస్ అనుకుంటే తొమ్మిది మంది ఎమ్మెల్యేలు కూడా బీఆర్ఎస్ పార్టీలో ఉండరని సంచలన కామెంట్స్ చేశారు. ముఖ్యమంత్రిని లిల్లీ పుట్ అంటారా.... ప్రజల నుంచి వచ్చిన నాయకుడు రేవంత్ రెడ్డి... దొంగ పాస్ పోర్టులు చేయలేదు అంటూ వ్యాఖ్యలు చేశారు. విటమిన్ డీ తీసుకొని కేసీఆర్ దొంగ దీక్షలు చేసి చావు నోట్లో తలపెట్టి ఉద్యమం చేశానని చెప్పుకుంటారా అంటూ మండిపడ్డారు. కవిత జైలుకు పోయినా బుద్ధి మారలేదా అని ప్రశ్నించారు. అవినీతి చేసిన కేసీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మిర్యాలగూడలో రైస్ మిల్లుల దగ్గరికి తాను వెళ్ళాక రైతుల ధాన్యం రూ.2500 కొన్నారన్నారు. రేవంత్ రెడ్డి ముఖం చూసే ధైర్యం లేకనే రెండుసార్లు కేసీఆర్ అసెంబ్లీకి రాలేదన్నారు. 12–13 సీట్లలో కాంగ్రెస్ గెలుస్తుందని... బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటూ రాదన్నారు. కవిత జైలుకు పోయాక కేసీఆర్‌కు మెంటలా ఉందని.. అందుకే రేవంత్ బీజేపీలోకి పోతున్నారని అంటున్నారని మండిపడ్డారు. రెండేళ్లయినా కవితకు బెయిల్ రాదన్నారు. కేసీఆర్ కట్టె పట్టుకొని వేటాడుతాం అంటున్నారని.... రేపటి నుంచి తామూ వెంటాడుతామంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.



ఎల్కతుర్తి మండలంలో శ్రీరామనవమి సందర్భంగా పెంచికల్ పేట్, సూరారం. దండేపల్లి, బావుపేట, గోపాల్పూర్ గ్రామాల్లో సీతారాముల కళ్యాణంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదం తీసుకున్న రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

# మహిళలకు అధికారం అందని ద్రాక్షేనా?




జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజామంటలు):
దేశంలోని ప్రతి రాజకీయ పార్టీ మహిళల ఓట్లపై ప్రధానంగా దృష్టి పెడు తుంది. ఇందు కోసం మహిళా సాధికారత, వారికి 33 శాతం రిజర్వేషన్లు, హక్కులువంటి అంశాలపై చుట్టూ రాజకీయాలు నడుపుతుంది. కానీ, నిజ జీవితంలో మాత్రం అవేమీ కార్యరూపం దాల్చటం లేవు. ఇందుకు రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా గుజరాత్‌లోని ప్రధాన పార్టీలు బీజేపీ, కాంగ్రెస్‌లు మహిళలకు కేటాయించిన అతి తక్కువ సీట్లే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. ఈ రెండు పార్టీలు ఈ సారి నలుగురు చొప్పున మహిళలను లోక్‌సభ బరిలో నిలిపాయి.

ముఖ్యంగా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించటం, అందుకు పార్లమెంటులో చట్టం చేయటం.. అన్నీ తమ కారణంగానే అని చెప్పుకునే బీజేపీ.. సాక్షాత్తూ ప్రధాని మోడీ సొంత రాష్ట్రంలోనే వారికి మహిళలకు సీట్లు కేటాయించటంలో విముఖతను చూపుతుండటం గమనార్హం. ఈసారి బీజేపీ నలుగురు, కాంగ్రెస్ నలుగురు మహిళలను తమ పార్టీల నుంచి లోక్‌సభ ఎంపీ అభ్యర్థులుగా పోటీలో ఉంచాయి. గుజరాత్‌లో దాదాపు 2.39 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మొత్తం నమోదైన ఓటర్లలో 50 శాతం మంది వారే. అయినప్పటికీ చెప్పు కోదగిన సంఖ్యలో కూడా ప్రధాన పార్టీలు మహిళలకు లోక్‌సభ సీట్లను కేటాయించక పోవటాన్ని మేధావులు, స్త్రీ అభ్యుదయవాదులు తప్పు బడుతున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో గుజరాత్‌లోని మొత్తం 26 లోక్‌సభ స్థానాల్లో బీజేపీ నుంచి ఆరుగురు మహిళా ఎంపీలు గెలిచారు. అయితే ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ నలుగురికి మాత్రమే పరిమితం కావటాన్ని మహిళావాదులు వేలెత్తి చూపుతున్నారు. గుజరాత్‌లో మహిళా ఎంపీలు, అభ్యర్థుల ప్రాతినిధ్యం క్రమంగా క్షీణిస్తున్నది.

26 స్థానాలకు గానూ ప్రస్తుతం బీజేపీ నామినేట్ చేసిన నలుగురు మహిళ లలో జామ్‌నగర్ స్థానానికి పూనమ్ మేడమ్, సబర్ కాంతా స్థానానికి శోభనా బరయ్య, భావ్‌నగర్ స్థానానికి నీము బంభా నియా, బనాస్ కాంతా స్థానానికి రేఖా బెన్ చౌదరి ఉన్నారు. ముఖ్యంగా, ఉత్తర గుజరాత్ లోని బనస్కాంత స్థానానికి బీజేపీ మహిళా అభ్యర్థిపై కాంగ్రెస్ మహిళ అభ్యర్థి పోటీ చేయనున్నారు. గుజరాత్ లో బీజేపీ, కాంగ్రెస్ రెండూ ఒకరిపై ఒకరు మహిళా అభ్యర్థులను నిలబెట్టిన ఏకైక సీటు ఇదే కావటం గమనార్హం.

ఇక కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదిం చిన నలుగురు మహిళా అభ్యర్థుల్లో జెనీ బెన్ ఠాకోర్ బనస్కాంత స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. అలాగే, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పోటీ చేస్తున్న గాంధీనగర్ స్థానం నుంచి సోనాల్ పటేల్‌ను కాంగ్రెస్ పోటీకి దింపింది. మిగతా రెండు స్థానాలైన అమ్రేలిలో జెని తుమ్మర్, దాహొద్‌లో ప్రభా తవియాడ్‌లు ఉన్నారు. గుజరాత్‌లో అహ్మదాబాద్ వెస్ట్, గాంధీనగర్, పోర్ బందర్, పటాన్, పంచ మహల్, ఖేడా, బరూచ్, వల్సాద్, నవ్‌సారి స్థానాల్లో ఇప్పటివరకు ఏ పార్టీ నుంచి కూడా మహిళా అభ్యర్థి ఎన్నిక కాకపోవటం గమనార్హం. రాజకీయ పార్టీలకు గెలుపు, అధికారం తప్పితే.. మహిళ లకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలన్న ఆసక్తి ఉండదని మేధావులు, విశ్లేషకులు అంటున్నారు. మహిళపై మరొక మహిళను నిలబెట్టటం, ఓడిపోయే స్థానాల్లోనూ మహిళనే బరిలో ఉంచి కంటి తుడుపు చర్యగా సీట్లను కేటాయిస్తున్నారని చెప్తున్నారు.



## సింగరయ్య విశ్వేశ్వర స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం

ఎల్కతుర్తి ఏప్రిల్ 17 (ప్రజామంటలు):
ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించిన వైస్ ఎంపీపీ తంగెడ అనిత నగేష్ దంపతులు. కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ బచ్చు రాజేశ్వరరావు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు సూరారం గ్రామ ప్రజలు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## కన్నుల పండుగగా రాములోరి కళ్యాణం

గొల్లపల్లి ఎప్రిల్ 17 (ప్రజామంటలు):
గొల్లపల్లి మండలంలోని శ్రీరామనవమి వేడుకలను వివిధ గ్రామాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో పూజారుల వేదమంత్రాలు నడుమ రాములోరి కళ్యాణ మహోత్సవమును కన్నుల పండువల నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాములోరి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా గర్భగుడిలోని స్వాముల వారిని దర్శించుకొని మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు హనుమాన్ దీక్ష పరులు పాల్గొన్నారు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ :**
శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని గొల్లపల్లి మండల కేంద్రంలోని రామాలయంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అనంతల భూమయ్య, మాజీ సర్పంచ్ మూస్కె నిశాంత్ రెడ్డి, హనుమాన్ దీక్షపరులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 22న నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా టి. జీవన్ రెడ్డి నామినేషన్

- మద్దతుగా వేలాదిమంది తరలిరావాలి
- జీవన్ రెడ్డి గెలుపు కోసం గల్ఫ్ కార్మికులు కృషి చేయాలి
- ఎన్ ఆర్ ఐ పాలసీ డిక్లరేషన్ ఆవిష్కరణ
- టీపీసీసీ సెల్ కన్వీనర్ డా. షేక్ చాంద్ పాషా పిలుపు





జగిత్యాల ఏప్రిల్ 17 (ప్రజామంటలు):
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో తాటిపర్తి రాం చంద్ర రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగ భూషణం,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్ కైరి భూమా గౌడ్, పట్టన కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు నేహాల్ తో కలిసి టీపీసీసీ ఎన్‌ఆర్‌ఐ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ పాషా ఎన్‌ఆర్‌ఐ పాలసీ కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ.... గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డి ని గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం సాధ్యమని అన్నారు. గల్ఫ్ కార్మికులు కాంగ్రెస్ కు మద్దతు తెలిపి, జీవన్ రెడ్డి నీ నిజామాబాద్ ఎంపీ గా గెలిపించాలని కోరారు. ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లే కార్మికులకు గల్ఫ్ లో ఉపాధి అవకాశాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేలా ఉచిత నైపుణ్య శిక్షణ ఇవ్వడంతోపాటు సర్టిఫికెట్ జారీచేసి నైపుణ్యాలకు అనుగుణంగా స్థానికంగా, విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తాం. ఉపాధి కోసం వలస వెళ్లే కార్మికుల కోసం ఆన్లైన్, ఆన్లైన్ ద్వారా ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తాం. గల్ఫ్ నుండి తిరిగి వచ్చిన కార్మికులకు, గల్ఫ్ బాధిత కుటుంబాలకు రిహాబిలిటేషన్ పథకం రూపొందించి, ఆదుకుంటాం. గల్ఫ్ కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు పిఎంకేఆర్ ఫండ్స్ మాదిరిగా ప్రత్యేక నిధి ఏర్పాచేసి గల్ఫ్ కార్మికులకు సంక్షేమానికి పెద్దపీఠ వేస్తాం. గల్ఫ్ కార్మికుల సమస్యలు పరిష్కరించడం కోసం ఎన్‌ఆర్‌ఐ కమిషన్, ఎన్‌ఆర్‌ఐ పోలీస్ స్టేషన్లు, ఎన్‌ఆర్ ఐ కోర్టులు, ఎన్‌ఆర్‌ఎఐ హెల్ప్ లైన్లు ఏర్పాటు చేస్తాం. ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లి మానసిక ఒత్తిళ్లతో బలవన్మరణాలకు పాల్పడినా.... సాధారణంగా మృతి చెందినా ఏ విధంగా మరణించినా, గల్ఫ్ బాధిత కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షలు పరిహారం అందించి ఆదుకుంటాం. గల్ఫ్ నుండి తిరిగి వచ్చిన కార్మికుల కుటుంబాలకు సంక్షేమ పథకాల అమలు, ఉపాధి కల్పనలో ప్రాధాన్యత ఇస్తాం. గల్ఫ్ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ప్రవాస భారతీయ భీమా పథకం కింద అందిస్తున్న రూ. 10 లక్షల పరిహారాన్ని రూ. 25 లక్షలు పెంచుతాం. ఈనెల 22న నిజామాబాద్ ఎంపీ అభ్యర్థిగా తాటిపర్తి జీవన్ రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా మద్దతుగా వేలాదిమంది తరలిరావాలని చాంద్ పాషా పిలుపునిచ్చారు.

## ఆరూరి రమేష్ గెలుపుకై ఇంటింటికి ప్రచారం

ఎల్కతుర్తి ఏప్రిల్ 17 (ప్రజామంటలు):
భారతీయ జనతా పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ ని గెలిపించడమే లక్ష్యంగా 56వ డివిజన్ అధ్యక్షులు మందోటి మహేందర్ పటేల్ అధ్యక్షతన ద్వారక సాయి కాలనీ రోడ్ నెంబర్ 1 2 3 లో ప్రచారం లో పాల్గొన్న కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి అమృత రావు కిసాన్ మోర్చా ట్రెజరర్ కటకం రాజేష్ పటేల్ డివిజన్ ఉపాధ్యక్షులు లీగల శివరాం సహాయ కార్యదర్శి పేరాల కుమార్ స్వామి కార్యవర్గ సభ్యులు కోటగిరి నరేందర్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ వేల్పుల శ్రీనివాస్ పటేల్, బూతు అధ్యక్షులు కేసిరెడ్డి రామచంద్రారెడ్డి, తంగళ్ళపల్లి రామచందర్, బీజేవైఎం అధ్యక్షులు ఇమ్మడి సందీప్ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.




# భద్రాచలం సీతమ్మ తల్లికి రంగులు మార్చే బంగారు చీర

## తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకొన్న 'నల్ల విజయ్'




రాజన్నసిరిసిల్ల ఏప్రిల్ 17 (ప్రజామంటలు):
తన తండ్రి నల్ల పరందాములు నెలకొల్పిన వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని, అదే దిశలో చేనేత మగ్గంపై పలు ప్రయోగాలు చేస్తూ, తండ్రికి దగ్గర తనయుడు అనిపించుకున్నారు నల్ల విజయ్. సిరిసిల్లలో అగ్గిపెటెల్లో చీరను నేసి ఘనతను సాధించిన చేనేత కాళా కారుడిగా గుర్తింపు తెచ్చు కున్నారు. అతని కుమారుడు నల్ల విజయ్ ఇప్పుడు భద్రాద్రి సీతమ్మ తల్లికి బంగారు చీరను నేసి మరింత ఖ్యాతి సంపాదించారు. తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న నల్ల విజయ్ అగ్గిపెట్టెల్లో, దబ్బనంలో పట్టే చీరలను నేసి.. సిరిసిల్ల ఖ్యాతిని మరింత పెంచారు. కుట్టు లేని కుర్తా, పైజామా ను, అరటి నారతో విభిన్న మైన వస్త్రాలను నేసి చేనేత కళా రత్న అవార్డును సైతం అందుకున్నారు. రాజన్నసిరిసిల్ల పట్టణానికి చెందిన నేత కార్మికుడు నల్ల విజయ్ భద్రాచల సీతమ్మ తల్లికి వినూత్నముగా నేసిన చీరను బహుకరించేందుకు సిద్దమయ్యాడు. నల్ల విజయ్. చేనేత మగ్గం పై బంగారు చీరను నేసి పలువురితో అభినందనలు అందుకున్నారు.

## ఆమె అగ్ని కణము



ఆలయ మఠాధిపతుల అశ్లీలతను
-శిలువ వేసిన
ఇలదేవత!
శ్రీనివాసుని
ఛీత్కరించిన-
అగ్నిశిల
సీతా మాత!
కామాంధుని కాళ్లతో
తన్నిన-
ఆత్మాభిమాని
కాళీమాత!
మదపుటేనుగను మాటువేసి
-మర్దన చేసి కీర్తి కెక్కిన చిరుత
నోటుకో ? వే(తా)లం పాటకో?
వేటవలలో చిక్కని విజేత!
లైంగిక వేధింపులకు
లొంగకుండా-పురుషాధిక్యాన్ని పాతరేసిన
దుర్గామాత!
అబల ఆటబొమ్మ కాదని
-అపరజాణక్యాన్ని చాటిన సుచేత!
చీకటి చిత్రాలను వెలికి తీసిన-స్త్రీలోకాన్ని
జాగృతపరిచిన లలన
"అరుణ" పతాక!

(బాబాలు, స్వామీజీల రాసలీలలు
పట్టించిన సందర్భంలో)

-రోజాపతి.




## కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను నెట్ బ్రౌజ్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com

## భూ దేవత



హరి పురంలో ఉండే పుష్పరాజ్ ప్రకృతి ప్రేమికుడు. అతను తన సొంత డబ్బు ఖర్చు పెట్టి ఎన్నో ఖాళీ స్థలాలలో చెట్లు నాటించాడు.

ఎవరైనా చెరువులను ఆక్రమించి ఇల్లు కడుతుంటే ఊరకునేవాడు కాదు. ఏదో విధంగా వారిమీద వత్తిడి తెచ్చి చెరువు దురాక్రమణనను ఆపించేవాడు.

ఇవే కాకుండా జంతవులను పక్షులను ప్రేమించమని, కాపాడమని ప్రచారం చేసేవాడు. అటు వంటి మూగ జీవాలకు తగిన స్థలాల్లో త్రాగు నీటిని ఏర్పాటు చేసేవాడు.

ఇలా ఉండగా ఆ రాజ్య రాజు రహదారిని నిర్మిస్తూ హరిపురంలో అడ్డు వచ్చిన పెద్ద వృక్షాలను నరికించి రహదారి నిర్మించ సాగాడు. ఇది పుష్పరాజ్ ని ఎంతో బాధించింది. ప్రజలందరినీ ఈ విషయంలో చైతన్య పరచి ఆ రహదారిని వేరే చెట్లు లేని స్థలం ద్వారా వేసేట్టు పుష్పరాజ్ మార్పులు చేయించాడు.

ఒక రాత్రి పుష్పరాజ్ ఈ భూమిని, ప్రకృతిని తాను చనిపోయిన తరువాత కూడా కాపాడే ప్రణాళిక ఆలోచించాడు.

వెంటనే తనకున్న ఎకరం స్థలంలో ఓ మంచి గుడి కట్టించాలని ప్రణాళిక తయారు చేశాడు ఉత్తమ శిల్పులను పిలిపించి అద్భుత గుడికి ముహూర్తం పెట్టించాడు.ఆ గుడి పూర్తి అయ్యేంత వరకు చూడటానికి ఎవరికీ అనుమతి ఇవ్వలేదు.

గుడి చుట్టూ మంచి చెట్లు ఆహ్లాదకర వాతావరణంతో ఎంతో ఆనందకరంగా ఉంది. గుడిలో మూల విరాట్టు ఏమిటంటే అద్భుత భూగోళం. గుడి గోడల మీద భూగోళాన్ని రక్షించాలని వాతావరణ కాలుష్యం లేకుండా ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని,చెట్లు విరివిగా పెంచాలని,నీటిని పొదుపుగా వాడాలని,అడవులను రక్షించాలని వ్రాయించాడు.

ఆ గుడిని దర్శించిన ప్రతి ఒక్కరూ ఎంతో స్ఫూర్తి పొంది అందరూ మనం నివసిస్తున్న ఈ భూమిని, పర్యావరణాన్ని రక్షించాలని నిర్ణయించుకోసాగారు. ఆ గుడితో పాటు పుష్పరాజ్ పేరుకూడా చరిత్రలో నిలచిపోయింది.

**కంచనపల్లి వేంకట కృష్ణారావు,**
**హైదరాబాద్, 9348611445**

## మతి భ్రమించిన మాటలు

కెసిఆర్‌తో పాటు ఆయన అనుయాయులు, అనుచరులు కూడా శాపనార్థాలకు అలవాటు పడ్డారు. గత పదేళ్లుగా రాజ్యం అనుభవించిన వారు ఇప్పుడు తట్టుకోలేక పోతున్నారు. అధికారం పోయిందన్న బాధలో ఏదేదో మాట్లాడుతున్నారు. అందుకే తెలంగాణ అంతా ఆగం అయిపోయిందన్న రీతిలో గగ్గోలు పెడుతు న్నారు. ఎపిలో జగన్ కూడా నేను లేకుంటే ఇక అంతే సంగతులని చెబుతున్నారు. అంటే వీరు మేము లేకుంటే రాష్ట్రాలు అతలాకుతలం అవుతాయని, అభివృద్ధి ఆగిపోతుందని భావిస్తున్నారు. తెలంగాణ లో పదేళ్లుగా సాగు,తాగునీటికి ఢోకా లేకుండా చేశామని కెసిఆర్ అంటున్నారు. మరి ఈ మూడు నెలల్లోనే ఆ నీరంతా ఎక్కడికి పోయిందో కెసిఆర్ చెప్పాలి. కాళేశ్వరం అవినీతిపైనా, అఆర్థిక దుస్థితిపైనా నోరు విప్పడం లేదు. రైతుబంధు పేరుతో జరిగిన అక్రమాలపై నోరు మెదపని కెసిఆర్ రేవంత్‌పై దుమ్మెత్తి పోస్తున్నారు. లిల్లీపుట్ ప్రభుత్వం అంటూ విమర్శలు చేస్తున్నారు. తన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి చేస్తున్న ఎత్తుగడలో భాగంగా విమర్శలకు పదను పెట్టారని భావించాలి. ఎందుకంటే ప్రాజెక్టులు కట్టి ఉంటే నీళ్లు ఏమయ్యాయి. మిషన్ భగీరథ సక్రమంగా ఉంటే ఎందుకు ఈ మూడు నెలల్లోనే పథకం నీరుగారి పోయింది. అంటే పథకం పేరుతో చేసిన ప్రచారం అంతా ఉత్తిదే అని అర్థం చేసుకోవాలి. ఇంతకాలం అబద్దాలు ప్రచారం చేసి ప్రజలను నమ్మించారని అనుకోవాలి. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ అంశాలపై రెండు మూడు రోజులలో టీవీలలో కూర్చుని మొత్తం చెబుతానని కెసిఆర్ మీడియాతో చెప్పారు. కానీ ప్రకటనలు చేసి..రోజులుగా గడిచిపోతున్నా..ఆయన టీవీల ముందుకు రాలేకపోయారు. లిక్కర్ కేసులో చివరికి కుమార్తె అరెస్టు గరించి కూడా ఒక్క మాట మాట్లాడటం లేదు. కవితను ఈడీ జైలుకు పంపి నెల రోజుల అయింది. ఈ లోపు సీబీఐ కూడా అరెస్టు చూపించింది. అయినా ఎన్నికల బహిరంగసభల్లో కేసీఆర్ రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకుంటున్నారు తప్ప నిజాలు వెల్లడించడం లేదు. రాజకీయ వ్యాఖ్యలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రేవంత్ బీజేపీలో చేరబోతున్నారని ఓ రాయి విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చాక అనేక విషయాలపై ఆరోపణలు వచ్చాయి. అన్నింటికి మించి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దద్దరిల్లుతోంది. ఇలా కేసీఆర్ ఇంకా అనేక కీలక విషయాలపై స్పందించడం లేదు. కూతురు కవిత అరెస్టుపై ఇంతవరకు స్పందించలేదు. తన కూతురు అరెస్టు అక్రమమని కాని సక్రమమని కాని కేసీయార్ ఇంతవరకు మాట్లాడకపోవటమే ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కూతురును ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఈడీ, సీబీఐలు అరెస్టులు చేసినా సైలెంట్ గా ఉన్నారు. తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న టెలిఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారిస్తున్న స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటికే సుమారు పదిమంది పోలీసు అధికారులను అరెస్టుచేశారు. వీరంతా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు ప్రత్యర్థుల ఫోన్లను ఎలా ట్యాపింగ్ చేసింది పూసగుచ్చినట్లు చెప్పినట్లు మీడియా లో ప్రచారం జరుగుతోంది. అరెస్టయిన పోలీసు అధికారులు చెప్పిన సమాచారం ప్రకారం ప్రభుత్వంలోని పెద్దతలకాయ ఆదేశాల ప్రకారమే ట్యాపింగ్ జరిగిందని వాంగ్మూలాలు ఇచ్చారని అంటున్నారు. ఇదే విషయమై మంత్రులు, అధికార కాంగ్రెస్ నేతలు, కేంద్రమంత్రి, బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తదితరు లంతా ట్యాపింగ్ కు బాధ్యులుగా కేసీయార్, కేటీయార్, హరీష్ రావులపైనే ఆరోపణలు చేస్తున్నారు. టెలిఫోన్ ట్యాపింగ్ కు బాధ్యత వహించాల్సింది కేసీయారే అని అందరికీ తెలుసు. పైగా తమ హయాంలో ట్యాపింగ్ జరిగిందని స్వయంగా కేటీయారే అంగీకరించారు. కొడుకు ట్యాపింగ్ జరిగిందని అంగీకరించిన తర్వాత ట్యాపింగ్ జరగలేదని కేసీయార్ అనేందుకు లేకుండా పోయింది. ట్యాపింగ్ తో తనకు సంబంధం లేదని తప్పించుకునేందుకూ లేదు. ఇవన్నీ పక్కన పెట్టి కొత్తగా పల్లవి అందుకున్నారు. ఇప్పుడు కేటీఆర్ తో పాటు కేసీఆర్ కూడా.. రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారని అంటున్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల రేవంత్ రెడ్డి మీద ప్రజల్లో అపనమ్మకం కలిగించడమా లేక తమకు ఎన్నికల్లో లబ్ది చేకూరుతుందని అనుకుంటున్నారా అన్నది అర్థం కావడం లేదు. రాష్ట్రాన్ని కుదిపివేస్తున్న కీలక అంశాలపై స్పందిం చకుండా రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారంటే.. బీఆర్ఎస్‌కు ప్రజలు ఓట్లు వేస్తారా అన్న ప్రశ్న కూడా సహజంగానే వస్తుంది. కేవలం రాజకీయ ప్రకటనలతో మభ్య పెట్టడం మానుకోవాలి. ఇప్పటికే ఎన్నికల నాటకంలో బిఆర్ఎస్ నేతలు భంగపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడంతోపాటు ప్రజల అభిమానాన్ని చూరగొన్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఇక అంతా బాగు చేశానని ప్రకటించిన సింగరేణి నిధులు కరిగిపోగా.. అప్పుల కోసం వేట మొదలుపెట్టింది. అప్పుల కోసం ఆర్థిక సంస్థల చుట్టూ తిరుగు తోంది. ప్రతి ఏటా భారీ లాభాలను ఆర్జిస్తున్నట్టు ప్రకటనలు చేస్తూనే అప్పుల కోసం అన్వేషించడం మేడిపండు చందంగా కనిపిస్తోంది. ఇచ్చిన హామీలను పక్కన పెట్టడం, ప్రజలను మభ్య పెట్టడం గత పదేళ్లలో కెసిఆర్ బాగా అలవాటు చేసుకున్నారు. ఉన్నది లేనట్లుగా ప్రచారంల చేయడంలో వీరు దిట్టలని తేలిపోయింది. నిజాం షుగర్స్ 9 ఏళ్లయినా తెరుచుకోలేదు. ఆజంజాహీ ముచ్చటేలేదు. ఆసియాలోనే అతి పెద్దదిగా గుర్తింపు పొందిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూతపడి కార్మికులు రోడ్డుపాలయ్యారు. తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే మూతపడిన ఈ ఫ్యాక్టరీని తెరిపిస్తామని 2014 ఎన్నికల సందర్భంగా కేసీఆర్ ప్రకటించారు. ఉమ్మడి వరంగల్‌లోని ఏపీ రేయాన్స్ ఫ్యాక్టరీ పరిస్థితి కూడా ఇంతే. తెలంగాణలో మూతపడిన పరిశ్రమల ఊసెత్తని కేసీఆర్ పదేళ్లుగా ప్రజలను మోసం చేశారు. నిజంగానే కెసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే తెలంగాణలో మూతపడ్డ పరిశ్రమలను తెరిపించే వారు.ఎన్నికల ముందు చేసే ప్రయత్నాలు ఎప్పటికైనా బెడిసి కొడతాయి. రాజకీయాలు చేయడం వేరు..ప్రజలకు సేవచేయడం వేరు..ప్రజలను నమ్మించి ఓట్లు కొనుగోలు చేయడం వేరు. ఈ ప్రక్రియలో ఎవరు ఎటువైపు అన్నది ప్రజలు గమనిస్తూనే ఉంటారు. అందువల్ల చిత్తశుద్ధితో చేసే ప్రయత్నాలను మాత్రమే ప్రజలు స్వాగతిస్తారు. ఎందుకంటే ఇప్పుడు కెసిఆర్, బిఆర్ఎస్ నేతలు రేవంత్ ప్రభుత్వం విషయంలో చేస్తున్న ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదు.

# కనుమరుగు అవుతున్న కట్టడాలు..
## తెరమరుగు అవుతున్న చారిత్రక నిర్మాణాలు..



**రక్షణపై శ్రద్ద లేని ప్రభుత్వాలు**

**ఏప్రిల్ 18...అంతర్జాతీయ చారిత్రక కట్టడాల దినోత్సవం**

**లేదా ప్రపంచ వారసత్వ దినోత్సవం**

**రామ కిష్టయ్య సంగన భట్ల..**
**9440595494**

అంతర్జాతీయ చారిత్రిక కట్టడాల దినోత్సవం (ప్రపంచ వారసత్వ దినోత్సవం) ప్రతి ఏట ఏప్రిల్ 18న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. వారసత్వ పరిరక్షణ అంశాల ఆధారంగా 1984, జనవరి 27న నాటి భారతదేశ ప్రధాని ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చైర్మన్‌గా భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ (ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ -ఇంటాక్) అనే సంస్థ ఏర్పాటు చేయబడింది. దీనికి తోడుగా, భారతదేశ వారసత్వ సంపద విలువ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు 'భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ', 'రాష్ట్ర పురావస్తు శాఖ'లకు బాధ్యతలు అప్పగించ బడ్డాయి.

అవి భక్త కరీంనగర్ జిల్లా గత కీర్తికి ప్రాచీన చరిత్రకు నిలువుటద్దంగా నిలిచి ఉంది. రాష్ట్ర పురావస్తు శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణ శాస్త్రి అపురూప పరిశోధనల ఫలితంగా, జిల్లా పాక్చరిత్ర 50వేల సంవత్సరాలకు పూర్వం ఉన్నదని రుజువైతే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. గౌతమి నదీ దక్షిణ తీరమున పరి వ్యాప్తమై ఉన్న, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భారతీయులకు, సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత, కాల ప్రవాహంలో కొట్టుకుని పోయినా, ఉత్సాహవంతులైన చారిత్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలితంగా కథలుగా, గాథలుగా, నోళ్లలో, రాళ్లలో, ఆకులలో, రేకుల లో అక్కడక్కడ నిక్షిప్తమైయున్న చరిత్ర కొంతవరకు వెలుగులోనికి రాగలిగింది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనులు మొట్టమొదటి రాజ వంశం అనీ, అదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతము అనుకుంటే కాదని, అంతకుముందే పురాణాలలో పేర్కొనబడిన ఆంధ్ర భృత్యులని, తొలి ఆంధ్ర ప్రభువుల సేవకులనే విషయం, కోటిలింగాల తవ్వకాలలో బయల్పడడం విశేషం. కరీంనగర్ జిల్లాలోనే శాతవాహనుల మూలపురుషులకు ఆవాస స్థానమని చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. శ్రీముఖుని కి చెందిన నాణాలను, ధర్మపురి వాస్తవ్యుడైన చారిత్రక పరిశోధకుడు కీర్తిశేషులు సంగనభట్ల నరహరిశర్మ కనుగొన్నాక, శాతవాహన వంశానికి మూల పురుషుడు అనదగిన శ్రీముఖుడు, కోటిలింగాల రాజధానిగా చేసుకొని పరిపాలించాడని రుజువైనాక, చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. క్రీస్తుపూర్వం శతాబ్దాల క్రితమే ఆంధ్ర రాజ్యం, శాతవాహనుల ఏలుబడిలో వర్ధిల్లిన, వారి అభిమాన పాత్రమైన బౌద్ధమతం, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య మత మై విరాజిల్లింది. ప్రాచీనమైన ప్రతి గ్రామం పేరులో ప్రతి నిర్మాణ



కౌశలంలో, ప్రతి కట్టడం లో వస్తువులు, మట్టి పాత్రలు, మతంతో పెనవేసుకున్న చరిత్ర పలుకుతుంది.

శాతవాహన చక్రవర్తుల చత్రచ్ఛాయలలో, బౌద్ధమతం విస్తరించి, శాంతి అహింసలు, విశ్రమించిన ఈ ప్రాంతాల్లో, నాటి ప్రజల ఆరాధ్యాలైన స్థూపాలు, శిల్పాలు, కట్టడాలు, తవ్విన చోటల్లా దర్శనమిస్తూ, వెలకట్టలేని వేల సంవత్సరాల చరిత్రకు, మౌన సాక్షీ భూతాలుగా నిరాదరణ నీడలో మగ్గుతూ, తమ దుస్థితికి చింతిస్తూ, అనాసక్తులైన, అధికారుల, ప్రజాప్రతినిధుల అశ్రద్ధ, నిర్లక్ష్యానికి క్రుంగి కృశిస్తు, ఆయువు తీరకముందే అస్తమిస్తున్నాయి. నిన్నటి వరకు ఆలనా పాలనా కరువై "బుద్ధం శరణం గచ్ఛామి" అంటూ దీనంగా విలపించిన ధర్మపురి నియోజకవర్గంలోని పాషా యిగాం బౌద్ధ స్తూపం, ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది.

క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తి జరిగినా, అశోకుని కాలం కన్నా ముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాతవాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపాన్ని కి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తం భాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికి చెందినదిగా "దూళికట్ట స్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు.

క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం నాగ సింపీ యకాయ, జమజోరాగ బ్రహ్మ లేఖలు, స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం - కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్నపూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిజ్ఞాగుడు, ఈ ప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూప ప్రాధాన్యత స్పష్టమౌతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్ 25వ తేదీన నేల కూల్చ బడింది.

ఆ తర్వాత ముక్కలైన ఆ స్తూప పలకలను చేర్చి, జిల్లా కేంద్ర పురావస్తుశాఖ మ్యూజియంలో భద్రపరిచి, తిరిగి స్థాపించడం జరిగింది. తత్ఫలితంగా పాశాయిగాంకు చెందిన బౌద్ధ స్తూపం, కనుమరుగై ఈ ప్రాంతం, చరిత్ర పుటల్లో నుంచి తొలగించబడి, ప్రాచీనత్వాన్ని కోల్పోయింది. అలాగే జూలపల్లి మండలంలోని క్రీస్తు పూర్వపు రెండవ శతాబ్ధికి చెందిన హుస్సే నియా వాగు - చిన్న వాగుల సంగమ స్థానంలో 47 శిల్పాలంకృత పలకలచే శోభితమై,





ఐదు పడగల "ముచిలింద నాగం" బోధివృక్షం మహాభినిష్క్రమణం చెక్కబడిన దూళికట్ట స్థూపం విశేష ప్రాధాన్యతను కలిగి ఉంది. "కాలచక్ర నిర్వహణ"కై దూళికట్ట నుండి అపురూప ఫలకాలను, అమరావతికి కొద్దికాలం క్రితం తరలించారు. కోటిలింగాల ధూళికట్ట మరియు మీర్జంపేట మానేరు తీరాన చారిత్రక శిల్పాలను, స్తూపాలను, కోటలను, పరి రక్షించేందుకు నాటి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 38 లక్షలకు పైగా నిధులు అర్ధాంతరంగా మళ్లించ బడినాయి.

ప్రాచీన కట్టడాలు, బౌద్ధ స్థూపాలు, ఆరామాలు, శిల్పీకరించిన అపురూప కళాకృతులు, ఈనాటి వారికి ప్రధానంగా చరిత్ర అంటే గౌరవం లేని సరైన అవగాహన లేని, పాలక అధికార వర్గాలకు తెలియక పోవచ్చు కాని, వాటి ప్రాశస్త్యానికి, వేల సంవత్సరాల వెలకట్టలేని, చారిత్రక నేపథ్యం ఉందన్న యతార్థాన్ని విస్మరించ రాదు. ఒకవైపు ప్రాచీనమైన బౌద్ధ వ్యాప్తికి సంబంధించిన, ఈ ప్రాంత చరిత్ర మరుగున పడుతుండగా... మరోవైపు ప్రాచీనత్వానికి ఆనవాళ్లు అయిన, అపురూప చారిత్రక సాక్ష్యాలను కనుమరుగు చేస్తుంటే, వారి ఆత్మ ఘోష వినిపిస్తుంటే, భారతీయ పురాతత్వ విభాగం ప్రపంచ పౌరుల ముందు తలదించుకోవాల్సిన దుస్థితి. గొప్పలు చెప్పుకోవడం కాదు గొప్పలు నిలబెట్టుకోవడమే గొప్ప తనం.

### అశేషమైన భక్తులు గ్రామస్తులతో

## కన్నుల పండుగగా రాములోరి కళ్యాణ మహోత్సవం





ఎల్కతుర్తి ఏప్రిల్ 17 ప్రజా మంటలు

ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో శ్రీ పశుపతి నాథ్ స్వామి వారి దేవస్థానం లో శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా అంగరంగ వైభవంగా ఉదయం 6 గంటల నుండి గణపతి పూజ పుణ్యహవాచనం శ్రీ పాశుపతినాథ స్వామికి పంచామృత రుద్ర అభిషేకం శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించామని ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ఈ కార్యక్రమము లో ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ గంజీ భావనరుషి, కమిటీ సభ్యులు రామారావు రవీందర్ రావు, రత్నాకర్ రావు, అన్నదానం జరిపించిన వారు మరియూ కల్యాణం జరిపించిన వారు కొండ సుధాకర్ సునీత, మార్క రాజిత సురేష్, భక్తులు శ్రవణ్ రావు కొమురయ్య, అంబాల మహేందర్, అంబాల కరుణాకర్, చిర్ర కొమురయ్య, రత్నాకర్ రావు విజయ్ లక్ష్మన్ రావు భక్తులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్త ప్రసాదాలు స్వీకరించి అన్నదానం లో పాల్గోన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శించిన ఆర్.ఎం.పి అసోసియేషన్



ఎల్కతుర్తి ఏప్రిల్ 17 ప్రజా మంటలు : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని పెంచికలపేట గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన ఆర్ఎంపీ డాక్టర్ ఇప్పలపల్లి రవీందర్ పెద్దకర్మ కార్యక్రమం వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి పరామర్శించిన ఎల్కతుర్తి మండల ఆర్ఎంపి అసోసియేషన్ అధ్యక్షులు ఆడెపు శ్రీ వర్ధన్ తోటి మిత్రులు ఆర్థిక సాయం అందించారు ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ దేవుడిచ్చిన అనుగ్రహంతో నిరుపేదలకు సేవ చేయాలనే లక్ష్యంతో మండలంలో ఉండే నిరుపేద కుటుంబాలకు ఉడత భక్తి సాయంగా సేవా కార్యక్రమాలు చేపడతానని సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ఆర్ఎంపి అసోసియేషన్ అధ్యక్షులు ఆడెపు శ్రీ వర్ధన్, (1)ఉపాధ్యక్షులు సాతూరి ప్రభాకర్ ,(2) ఉపాధ్యక్షులు కెక్కెర్ల సదానందం ,కార్యదర్శి ఎర్ర గొల్ల తిరుపతి, చిర్ర ఉదయ్ చందర్, అడ్డిగట్ల కృష్ణమూర్తి, ఎర్రోళ్ల సదానందం, శ్రీపతి నరేందర్, బి సంతోష్, జి నరేందర్, జి రాజు, బి రమేష్ బాబు, ముష్కె శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

## ఇసుక అక్రమ రవాణ, ట్రాక్టర్ల పట్టివేత



సైదాపూర్ ఏప్రిల్ 17 (ప్రజామంటలు):

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పరిధిలోగల ఎల్లబోతారం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల దృశ్య వాహనాల తనిఖీల్లో భాగంగా ఈరోజు బుధవారం రోజున సైదాపూర్ ఎస్సై జాన్సా ఆరోగ్యం ఆధ్వర్యంలో వారి సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా, దొంగచాటుగా ఇసుకను రవాణా చేస్తున్న జంగా పెల్లి గ్రామం వీణవంక మండలానికి చెందిన మూడు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని డ్రైవర్ తో పాటు టాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆరోగ్యం తెలిపారు.



ఇల్లందకుంటలో శ్రీ సీతా రాముల వారి కళ్యాణానికి విచ్చేసిన రాష్ట్ర రవాణా శాఖ మరియు బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్

## నేషనల్ హైవే విస్తరణతో కోల్పోతున్న భూములను పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల ఏప్రిల్ 17 (ప్రజామంటలు): రూరల్ మండలం అంతర్గాం లో నేషనల్ హై వే విస్తరణ లో కోల్పోతున్న భూములను పరిశీలించి, ప్రజలతోమాట్లాడి, న్యాయం చేస్తామని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అంతర్గాం గ్రామం నుండి జాతీయ రహదారి 563 నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారు సర్వే చేయడం జరిగింది. దీని వలన గ్రామంలో 45 పైన ఇండ్లు మరియు 100 మంది పైన రైతులు భూమి కోల్పోయే అవకాశం ఉందని, గ్రామం పక్కనుండే నేషనల్ హైవే వెళ్తున్నందున, జగిత్యాల, మేడిపల్లి, మల్యాల, కొండగట్టు వరకు రద్దీ ఉండడం వల్ల అంతర్గం వద్ద ఫ్లై ఓవర్ ఏర్పాటు చేయాలని, అండర్ పాస్ లు నిర్మించాలని, మళ్ళీ రీ సర్వే చేసి, 100 ఫీట్లు మించకుండా చూడాలని అని, ఎక్కువ భూములు పోకుండా రైతులకు, ప్రజలకు ఎక్కువ నష్టం జరుగకుండా చూడాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అధికారులను కోరారు.

## ఈనెల 19న బైక్ ల క్రష్ట్ సైలెన్సర్ల సర్కార్ వారి వేలం పాట

సికింద్రాబాద్ ఏప్రిల్ 17 (ప్రజామంటలు):

హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం ప్రకారం బేగంపేట లోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో ఉన్న వివిద రకాల మోటర్ సైకిళ్ళ (1000) క్రష్ట్ సైలెన్సర్లను ఈనెల 19న పబ్లిక్ వేలం పాట నిర్వహించనున్నారు. ఈనెల 19న ఉదయం 10.30 గంటలకు బేగంపేటలోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో చట్ట ప్రకారంగా, నియమనిబంధనాలకు అనుగణుంగా నిర్వహించనున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. క్రష్ట్ సైలెన్సర్లను కొనుగోలు చేసేందుకు పబ్లిక్ బహిరంగ వేలం పాటలో ఆసక్తి గల వ్యాపార విక్రేతలందరినీ ఆహ్వానిస్తున్నట్లు హైదరాబాద్ ఉత్తర జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్%-%1, ఇంచార్జీ అదనపు పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ బ్రాంచీ అధికారి తెలిపారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం

### జగిత్యాల జిల్లాలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ జ్యోతి

జగిత్యాల ఏప్రిల్ 17 (ప్రజామంటలు):

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పలు ఆలయాల్లో శ్రీరామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కోదండ రామాలయం, విద్యానగర్ ఎడ్ల అంగడి రామాలయం, చిన్నగట్టు అంజన్న దేవాలయం, మార్కండేయ దేవాలయాల్లో శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం నిర్వహించిన కల్యాణానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నీ భక్త శ్రదలతో సీతారాముల కల్యాణాన్ని వీక్షించారు. ఆలయాల్లో రామనామ జపం,జై శ్రీరామ్ నినాదాలతో భక్తులు దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కోదండ రామాలయంలో స్వామివారిని ఎమ్మెల్సీ, నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి దర్శించుకుని వేడుకల్లో పాల్గొన్నారు. మార్కండేయ స్వామి ఆలయంలో జరిగిన రాములోరి కళ్యాణంలో స్వామివారలకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ దంపతులు సమర్పించి వేడుకల్లో పాల్గొని స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు. జగిత్యాల రూరల్ మండలం చిన్నగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో రాములోరి కల్యాణాన్ని వేదబ్రహ్మణోత్తములు అత్యంత వైభవంగా జరిపించారు. స్వామి వారల ఉత్సవ మూర్తులను పల్లకిలో ఆంజనేయ స్వామి భక్తులు తీసుకువచ్చి అందంగా అలంకరించిన వేదికపై ఉంచి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా అర్చకులు జరిపించారు.

చిన్న గట్టు ఆంజనేయ స్వామి ఆలయ ఫౌండర్ చిట్ల అంజన్న-లత, వైద్యులు జంగిలి శశికాంత్ -రజిత దంపతులు కళ్యాణంలో పాల్గొని సీతారాములకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కల్యాణ వేడుకల కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి దంపతులు, ఎమ్మెల్సీ సతీమణి అహల్య, చంద్రకృష్ణా రెడ్డి, మాజీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొప్పెర వెంకట్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ చిట్ల శంకర్, కౌన్సిలర్ చుక్క నవిన్ కుమార్, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు అల్లాల సరితా రమేష్ రావు, గాజుల రాజేందర్, సీపెల్లి రవీందర్, చిట్ల నవీన్,రజిత, మంజుల శైలజ, రమ, శ్రీనివాస్ పెద్ద ఎత్తున హనుమాన్ దీక్షాపరులు, భక్తులు పాల్గొనగా అనంతరం అన్నదానం చేశారు.





## కమనీయం శ్రీరాములోరి కళ్యాణం

### పట్టు వస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు

జమ్మికుంట ఏప్రిల్ 17 (ప్రజామంటలు):

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామాలయంలో శ్రీరామనవమి పురస్కరించుకొని స్వామివారి కళ్యాణనికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వారి కుమారుడు అభినయ్ రావు, ఈ సందర్బంగా కళ్యాణ మహోత్సవం తిలకించెందుకు వచ్చిన భక్తులకు సకల ఏర్పాట్లు చేసినట్టు మున్సిపల్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవ సంధర్బంగా ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వేంకట్ పాల్గొని శ్రీసీతారాముల వారికి ముత్యాల తలంబ్రాలు పట్టువస్త్రాలను సమర్పించారు. పాల్గొన్న వి.బి. టీం సభ్యులు



ఇల్లందకుంట మండలం శ్రీ సీతారాముల వారి కల్యాణ మండపంలో స్వామి వారి కల్యాణానికి విచ్చేసిన భక్తులకు కనువిందు చేసిన 'కూన అంజలి పటేల్' నాట్య ప్రదర్శన

## దేవన్నపేట హనుమాన్ టెంపుల్ లో సీతారాముల కళ్యాణం

హసన్ పర్తి ఏప్రిల్ 17 (ప్రజామంటలు):

శ్రీ రామనవమి సందర్బంగా 65 డివిజన్ దేవన్నపేట హనుమాన్ టెంపుల్ బస్టాండ్ ఆవరణలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణం తరువాత అన్నదాన కార్యక్రమం కూడ చాలా అద్భుతంగా చాలా భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, అన్ని కుల వర్గాల ప్రజలు పాల్గొని చాలా కనులవిందుగా జరుపుకొన్నారు. దేవన్నపేట గ్రామం శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఈరోజు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించడం జరిగింది. సమస్త ప్రజానీకం ఆ రామచంద్రుల వారి ఆశీస్సులు ఉండాలని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పూజారి బెజ్జంకి వెంకటేశ్వర్లు, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పెరికపల్లి గ్రామంలో వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

సైదాపూర్ ఏప్రిల్ 17 (ప్రజామంటలు): శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సైదాపూర్ మండలంలోని, పెర్కపల్లి హనుమాన్ ఆలయంలో బుధవారం చూడముచ్చటగా కన్నుల విందుగా సీతారాములోరి కళ్యాణం అర్చకులు శంకరాచార్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, చైత్ర శుద్ధ నవమి అభిజిత్,లగ్నం మధ్యాహ్నం 12:05 గంటలకు ముహూర్త సమయం కాగానే వధూవరులైన సీతా రాముల తలలపై జిలకర బెల్లం ఉంచారు. అనంతరం మంగళ సూత్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులు వేద బ్రాహ్మణులైన శంకరాచారి, మహేష్ శర్మ సీతమ్మ వారి మెడలో కట్టారు. అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. సీతమ్మ తల్లి దండ్రులుగా పోతరాజు లక్ష్మి రాజు శ్రీరాముని తల్లిదండ్రులుగా బోల్ల సాయి లక్ష్మి రాజమౌళి వ్యవహరించి కళ్యాణం జరిపించారు. అనంతరం పెరిక పల్లి గ్రామానికి చెందిన భక్తులు దాదాపు వెయ్యి మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమం లో సీతారాముల కల్యాణ నిర్వాహకులు తిప్పని దేవేందర్, పోతరాజు కరుణాకర్, యాదగిరి తిరుమల పరమేశ్వర్, రాజ మౌళి, రాజు, బుచ్చయ్య, శంకరయ్య , పోతరాజు శ్రీనివాస్, పోత రాజు రమేష్, శంకరయ్య, కొమురయ్య, రాజు, అశో,క్ సుదర్శన





చారి, కుమారస్వామి, దేవేందర్, నాగరాజు, శంకరయ్య, రాజయ్య, శ్రీహరి, చింతము యాదగిరి, చింతం వెంకటయ్య తిరుమల, ఆశేషమైన భక్తులు, గ్రామస్థులు తరలి వచ్చి రాములోరి కళ్యాణ మహోత్సవాన్ని ఆనందంగా తిలకించారు.

## బుగ్గారంలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

### ఉత్సవ విగ్రహాలను బహుకరించిన భక్తుడు

బుగ్గారం ఏప్రిల్ 17 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో బుధవారం శ్రీ సీతారాముల కళ్యాణం అంగ రంగ వైభవంగా జరిగింది. 42 మంది హనుమాన్ దీక్షా పరుల ఆధ్వర్యంలో సకల సౌకర్యాలు కల్పించి కళ్యాణ ఏర్పాట్లు ఘనంగా చేశారు. స్వామి వారి ప్రసాదంగా భక్తులకు అన్నదానం కూడా నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు మంత్రోచ్చారణలతో పలు ప్రత్యేక పూజలు చేసి శ్రీ సీతా రాముల ఉత్సవ విగ్రహాలకు కళ్యాణం జరిపారు. పలువురు ప్రముఖులు, వివిధ పార్టీల నేతలు, హనుమాన్ దీక్షా పరులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. బుగ్గారం గ్రామానికి చెందిన ఎలగందుల శ్రీకాంత్ - స్వాతి అనే భక్తులు బహుకరించిన "శ్రీ సీతా రామ లక్ష్మణ ఆంజనేయ" ఉత్సవ విగ్రహాలతో కళ్యాణ ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రముఖులు దాతలను అభినందించారు.





## అవ్వ ప్రేమకు ప్రణవ్ బాబు ఫిదా అండగా ఉంటా అవ్వ అని హామీ

జమ్మికుంట ఏప్రిల్ 17 (ప్రజామంటలు): సీతారాముల కళ్యాణం చూడడానికి వచ్చిన ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామానికి చెందిన ఓ వృద్ధ మహిళ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ని చూడగానే అమితమైన ప్రేమతో తనకు రెండు కాళ్లు లేకున్నా చేతుల సహాయంతో ముందుకు నడుస్తూ ప్రణవ్ సార్ ను చూడాలంటూ ముందుకు వస్తుండగా ఏమవ్వా! బాగున్నావా! ఆరోగ్యం బాగుందా! కళ్యాణం చూడడానికి ఒక్కదానివే వచ్చావా... అంటూ ఆప్యాయంగా వృద్ధురాలిని పలకరించడంతో ప్రేమతో ఆ వృద్ధురాలు రాముని లెక్క ఉన్నావు సారు నువ్వు బాగుండాలి. దేవుడు చల్లంగా చూడాలంటూ ఆశీర్వదించడంతో నీకు అండగా నేనుంటానని ప్రణవ్ ఆ వృద్ధురాలికి హామీ ఇచ్చారు. వృద్ధురాలికి ప్రణవ్ షేక్ హ్యాండ్ ఇవ్వడంతో ఆనందంతో పరవశించిపోయింది. వెళ్లొస్తానవ్వ ఆరోగ్యం జాగ్రత్త అంటూ పలకరించి వెళ్ళాడు.






## బన్సీలాల్ పేట్ "డి" క్లాస్ లో అంబరాన్నంటిన శ్రీ సీతారాముల కల్యాణ వేడుక

సికింద్రాబాద్ ఏప్రిల్ 17 (ప్రజామంటలు): బన్సీలాల్ పేట్ డీ క్లాస్ ప్రాంతంలోని శ్రీరామ భక్త మండలి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుకలను కళ్యాణ వేడుకలను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో నిర్మించిన పచ్చని పందిరి, భాజా భజంత్రీలు, వేద పండితుల వేద మంత్రోశ్చరణాల మధ్య కళ్యాణ రాముడు సీతమ్మ వారి మెడలో మంగళ సూత్రాన్ని ధరింప చేశారు. సుమారు 3000 మందికి పైగా ఈ కళ్యాణ మహోత్సవానికి హాజ రైనట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఇంటికి రాముల వారి కళ్యాణ ఆహ్వాన పత్రాన్ని అందజేసినట్లు శ్రీ రామ తీర్థమైన శ్రీరామరసాన్ని భక్తులకు అంద౼జేసినట్లు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమంలో శ్రీరామ భక్త మండలి సభ్యులు భక్తులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బౌద్ధనగర్ లో శ్రీసీతారాముల కళ్యాణం

సికింద్రాబాద్ ఏప్రిల్ 17 (ప్రజామంటలు): శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ డివిజన్ లోని పలు ఆలయాల్లో శ్రీసీతారాముల కళ్యాణోత్సవాలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ లోని రామాలయంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవ వేడుకలను వేదపండితులు శాస్త్రోక్తంగా చేయగా, వందలాది మంది భక్తులు ఈసందర్భంగా ఆలయాన్ని సందర్శించి, రాములవారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. డివిజన్ కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకులు కంది శైలజ శ్రీకాంత్ శ్రీస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, ఆలయ చైర్మన్ భరద్వాజ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





## కన్నుల పండువగా జరిగిన రాములోరి కళ్యాణం

### పాల్గొన్న తలసాని శ్రీనివాస యాదవ్

సికింద్రాబాద్ ఏప్రిల్ 17 (ప్రజామంటలు): శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం బన్సీలాల్ పేట, బౌద్ధనగర్ డివిజన్ లల్లోని పలు ఆలయాల్లో శ్రీసీతారాముల కళ్యాణోత్సవాలు కన్నుల పండువగా నిర్వహించారు. బన్సీలాల్ పేట డివిజన్ లోని ముషీరాబాద్ చౌరస్తా లోని శ్రీసీతారామచంద్ర ఆలయం, పోల్ బాల్ టెంపుల్ లో జరిగిన రాములోరి కళ్యాణ వేడుకల్లో మాజీ మంత్రి , సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్ పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. కార్పొరేటర్ కుర్మ హేమలత, ఆలయ చైర్మన్ రాజేశ్ గౌడ్, గుర్రం పవన్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. బౌద్దనగర్ డివిజన్ లోని రామాలయంలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్, ఆలయ చైర్మన్ భరద్వాజ్, మాజీ కార్పోరేటర్ కంది నారాయణ పాల్గొన్నారు. శ్రీనివాస నగర్ లోని శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన శ్రీసీతారాముల వారి కళ్యాణ వేడుకల్లో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించిన కళ్యాణ వేడుకల అనంతరం వేలాది మందికి అన్నదానం నిర్వహించారు. ఆలయ ఈవో రాజేశ్, కమిటీ నిర్వాహకులు



పాల్గొన్నారు. బౌద్ధనగర్ న్యూ అశోక్ నగర్ హన్మాన్ ఆలయంలో శ్రీసీతారాముల కళ్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. బన్సీలాల్ పేట డివిజన్ డీ క్లాస్ ప్రాంతంలోని శ్రీరామ భక్త మండలి ఆధ్వర్యంలో రాములోరి కళ్యాణోత్సవ వేడుకలు నిర్వహించారు.

## పార్శీగుట్టలో కన్నుల పండువగా శ్రీరామనవమి వేడుకలు

సికింద్రాబాద్ ఏప్రిల్ 17 (ప్రజామంటలు): శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని బుధవారం సికింద్రాబాద్ లో పలు ఆలయాల్లో శ్రీసీతారాముల కళ్యాణోత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. బౌద్ధనగర్ డివిజన్ పార్శీగుట్టలోని అశోక్ నగర్ శ్రీహనుమాన్ దేవాలయంలో శ్రీసీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వందలాది మంది భక్తులు ఆలయాన్ని సందర్శించి, శ్రీస్వామివార్లను దర్శించుకొని, శ్రీసీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.



## శ్రీరామనవమి వేడుకలు అనాధలకు పానకం, అరటిపండ్ల అందజేత

సికింద్రాబాద్ ఏప్రిల్ 17 (ప్రజామంటలు): ఎలాంటి పండుగలను జరుపుకోలేని రోడ్డు పక్కన అనాధల పట్ల మానవత్వంతో ఆలోచించిన పద్మారావునగర్ లోని స్కై ఫౌండేషన్ నిర్వహకులు స్పందించారు. శ్రీరామనవమి పండుగ సందర్బంగా సికింద్రాబాద్ లోని పలు ప్రాంతాల్లో రోడ్ల పక్కన ఉన్న అనాధల దగ్గరికి వెళ్ళిన ఫౌండేషన్ నిర్వాహకులు వారికి పానకం, అరటిపండ్లను అందచేశారు. తమకు పండుగ అనుభూతిని ఇచ్చిన నిర్వాహకులకు అనాధలు కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావనిలు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా శ్రీసీతారాముల కళ్యాణం

### పట్టు వస్త్రాలను సమర్పించిన కలెక్టర్

ఇల్లందకుంట (ప్రజా మంటలు)

శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణం అంగ రంగ వైభవంగా జరిగింది. ముత్యాల తలంబ్రాలు పట్టువస్త్రాలు పచ్చని పందిట్లో శ్రీ రాములలోరు సితమ్మ తల్లి కల్యాణం కన్నుల పండువగా సాగింది. కళ్యాణానికి జిల్లా కలెక్టర్ అధికారికంగా శ్రీ సీతారామ చంద్ర స్వాములోరికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలను సమర్పించారు. అలాగే భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామ చంద్ర స్వామివారిని దర్శించుకున్నారు.



## శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ సప్తాహం ప్రారంభం





**ధర్మపురి ఏప్రిల్ 17 (ప్రజా మంటలు):** లోక కళ్యాణార్థం ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం శేషప్ప కళావేదికపై బుధవారం శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ సప్తహం ప్రారంభమైంది. ఆలయ వేద పండితులు బొజ్జ. రమేష్ శర్మ ,కొరిడే. చంద్రశేఖర్ శర్మలు భక్తులతో సంకల్పము పటింపజేశారు. అంతకుముందు హనుమ చిత్రపటంతో భక్తులు నగర సంకీర్తన నిర్వహించారు. ఈనెల 23వ తేదీ వరకు కార్యక్రమం నిర్వహించబడునని నిర్వాహకులు సంఘనపట్ల నరేందర్ శర్మ తెలియజేశారు. కార్యక్రమ అనంతరం మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ చేశారు.



## బ్రాహ్మణ వీధి హరిహరాలయంలో ఘనంగా సీతారాముల కల్యాణ వేడుకలు

**జగిత్యాల ఏప్రిల్ 17 (ప్రజా మంటలు)** జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణ వీధి హరిహరాలయంలో బుధవారం అంగరంగ వైభవంగా కళ్యాణ వేడుకలను నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణతో పాటు కళ్యాణ అక్షితలు అందజేశారు. వైదిక క్రతువులను సిరిసిల్ల కపిల్ శర్మ, మందమర్రి వాస్తవ్యులు ఆదిత్య శర్మ తదితరులు నిర్వహించగా మోతే మదన్, శేఖర్ దంపతులు కళ్యాణ పెద్దలుగా వ్యవహరించారు.





## పలు ఆలయాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా . భోగ శ్రావణి ప్రవీణ్

**జగిత్యాల ఏప్రిల్ 17 (ప్రజా మంటలు):** శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకల సందర్భంగా బుధవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి ప్రవీణ్ దంపతులు జగిత్యాల పట్నంలోని పలు ఆలయాల్లో నిర్వహించిన కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల నిర్వహకులు స్వామి వారి శేష వస్త్రం తో పాటు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఓటు.. ఆరు విధాలు..



**జగిత్యాల ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** ఓటున్న ప్రతి పౌరుడూ తెలుసుకోవాల్సిన ఓటు వేసే ఆరు విధానాలను జగిత్యాల పట్టణ న్యాయవాది ,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఇలా వివరించారు. 18 ఏళ్లు నిండిన వారంతా ఓటరు జాబితాలో నమోదయ్యాక... వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు నేరుగా వెళ్లి ఓటేయాలి. కొన్ని అసాధారణ సందర్భాలలో నేరుగా ఓటు వేయడం సాధ్యం కాదు. అలాంటి వారికి మరో నాలుగు విధాలుగా ఓటేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. అయితే... సంబంధిత ఓటరు ఎన్నికల సంఘం విధించిన నిబంధనలు పాటించాల్సి ఉంటుంది.

సాధారణ ఓటు:
సాధారణ ఓటు 18 ఏళ్లు నిండిన, ఓటుహక్కు కలిగిన ప్రతి పౌరుడు పోలింగ్ కేంద్రాల్లో నేరుగా ఓటు వేయడాన్ని సాధారణ ఓటు అంటారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటు:
పోస్టల్ బ్యాలెట్ ఓటు ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, ఉద్యోగులు,ఉపాధ్యాయులుసిబ్బంది పోలింగ్ రోజున... తమ స్వస్థలాలకు వెళ్లి ఓటేసే అవకాశముండదు. ఇలాంటి వారికి తపాలా బ్యాలెట్ ద్వారా ఓటును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించారు.

సర్వీస్ ఓటు:
సర్వీస్ ఓటు సైనికులు, పారామిలిటరీ దళాల్లోని ఉద్యోగులు, సిబ్బంది... విధుల నిర్వహణలో భాగంగా దూరప్రాంతాల్లో ఉంటారు. వీరు తమ స్వగ్రామాల్లో ఓటు హక్కును వినియోగించుకునేలా సర్వీస్ ఓట్ల విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది.

ప్రాక్సీ ఓటు:
ప్రాక్సీ ఓటు అంటే... తమకు బదులుగా ఇతరులను పంపి ఓటు వేయడం. పోలీసు, రక్షణ శాఖల్లోని ఇంటెలిజెన్స్, గూఢచారి సిబ్బంది ఎవరికీ తెలియకుండా విధులు నిర్వహిస్తుంటారు. వారు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు ఈ అవకాశం కల్పించారు.

టెండర్ ఓటు:
టెండర్ ఓటు జాబితాలో పేరుండీ, పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్లేసరికి తమ ఓటును వేరొకరు వేశారని తెలిశాక ఏమిచేయాలో పాలుపోని పరిస్థితిలో ఉన్న వారికి టెండర్ ఓటు ఇస్తారు. అయితే, తాను అంతకుముందు ఓటు వేయలేదని ఆ ఓటరు పోలింగ్ సిబ్బంది వద్ద నిరూపించుకోగలగాలి.

వృద్ధులకు, అంగవైకల్యం వారికి ఇంటి నుంచే ఓటు సౌకర్యం.. 85 ఏళ్ల వృద్ధులకు, 40 శాతం పైగా అంగవైకల్యం గలవారికి ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం కేంద్ర ఎన్నికల కమిషన్ కల్పించింది. ఫారం 12 డి ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులకు ఈ సౌకర్యం ఉంటుంది.







## పలు ఆలయాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**జగిత్యాల ఏప్రిల్ 17 (ప్రజా మంటలు)** శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకల సందర్భంగా బుధవారం స్థానిక శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ జగిత్యాల పట్నంలోని పలు ఆలయాల్లో నిర్వహించిన కళ్యాణ వేడుకలతో పాటు నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల నిర్వహకులు స్వామి వారి శేష వస్త్రం తో పాటు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# శ్రీరాములోరి సేవలో విప్ అడ్లూరి



**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** శ్రీ రామనవమి సందర్భంగా ధర్మపురిలోని స్థానిక అక్కపెల్లి శ్రీ రాజరాజశ్వర స్వామి వారి దేవాలయం నుండి శ్రీ రామ స్వామి వారి శోభాయాత్రను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజానికానికి రామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.సీతరామ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల ధర్మపురి నియోజక వర్గ ప్రజానికం పై ఉండాలనీ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

పలు దేవాలయాలను దర్శించుకున్న ప్రభుత్వ విప్

శ్రీ రామనవమి సందర్భంగా ధర్మపురి మండలంలోని ధర్మపురి, దమ్మన్నపేట, రాజారం,జైన, దొంతపూర్, తీగల ధర్మారం గ్రామాల్లో గల రామలయాలను దర్శించుకొని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా దోంతపూర్ గ్రామంలో రామ నవమి సందర్భంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి లక్ష పదహారు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ధర్మారం లో..
ధర్మారం మండల కేంద్రంలోని రామలయాన్ని దర్శించుకొని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం భవాని కమ్యునికేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు.

గొల్లపెల్లి మండలంలో..
గొల్లపెల్లి మండల కేంద్రంలోని రామలయాన్ని బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు.

జగిత్యాలలో..
అనంతరం జగిత్యాలలో నూతనంగా ఏర్పాటు చేసిన స్టార్ మల్టి స్పెషాలిటీ హాస్పటల్ ని ప్రారంభించి, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రసాద్, చిలుముల లక్ష్మణ్, అశెట్టి శ్రీనివాస్, యన్ యస్ యు ఐ అసెంబ్లీ అధ్యక్షులు శ్రవణ్, సుముక్, నరేందర్, వొజ్జల లక్ష్మణ్, రవీందర్, రమణ, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం రమనీయం శ్రీ సీతారాముల కళ్యాణం

### ఓడిబియ్యాన్ని సమర్పించిన మహిళలు - ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు








**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** కమనీయం రమణీయంగా శ్రీ సీతారాముల కల్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో శ్రీసీతరామలక్ష్మణ ఆంజనేయ స్వామి, ఎర్దండీ లో నుతనంగా నిర్మించిన రామలయంలో, వర్షకోండ లోని పంచముఖ అంజనేయస్వామీ ఆలయంలో, ఇబ్రహింపట్నంలో కోదండ రామలయంలో, అమ్మక్కపెట్ గ్రామంలో రామస్వామి గుట్ట అలయం లోని గ్రామాలలో బుధవారం శ్రీరామనవమి సందర్భంగా ఆలయ కమిటీ,గ్రామ అభివృద్ధి కమిటీ ల ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించారు ఈ సందర్భంగా సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలను ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక మండపంలో సీతారాముల వారి కళ్యాణం అర్చకులు వేదమంత్రోత్సరణ మధ్య నిర్వహించారు. కళ్యాణం అనంతరం మహిళలు ఓడిబియ్యాన్ని సమర్పించుకున్నారు. ఆయా గ్రామలలో భక్తులు స్వామి కీ ప్రత్యేక మెక్కులు చెల్లించుకున్నారు. ఏర్దండి గ్రామంలో రామాలయ నూతన ప్రతిష్ట మహెూత్సవం సందర్భంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఆయా గ్రామాలలో భక్తులకు ఏర్పాటు చేశారు. స్వామి వారిని అంజనేయస్వామీ భక్తులు, ఆయా గ్రామస్తులు పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, హిందు ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# 13 ఫోర్లు, 6 సిక్సర్లతో ఊహాకందని ఊచకోత



జోస్ ది బాస్.. ఓటమి అంచుల్లోకి వెళ్లిన టీంను.. తన సూపర్బ్ సెంచరీతో జట్టుకు విజయాన్ని అందించాడు. మంగళవారం కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది రాజస్తాన్ రాయల్స్. జోస్ బట్లర్ తన అసమానమైన బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు. 224 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో.. ఒకవైపు వికెట్లు పడుతున్నా.. మరోవైపు బట్లర్ ఒక్కడే చివరి వరకు మ్యాచ్‌ను చేజారకుండా చూసుకున్నాడు. దీంతో విరాట్ కోహ్లీ రికార్డును బద్దలుకొట్టడమే కాదు.. ఐపీఎల్ చరిత్రలోనే రెండోసారి రాజస్థాన్ జట్టుకు పెద్ద లక్ష్యాన్ని చేధించడంలో కీలక పాత్ర పోషించాడు జోస్ బట్లర్. జోస్ బట్లర్ కేకేఆర్‌తో జరిగిన ఇన్నింగ్స్‌లో 60 బంతుల్లో 9 ఫోర్లు, 6 సిక్సర్లతో అజేయంగా 107 పరుగులు చేశాడు. అతడి స్ట్రైక్ రేట్ 178.33. ఐపీఎల్ కెరీర్‌లో బట్లర్‌కి ఇది 7వ సెంచరీ కాగా, టీ20 కెరీర్‌లో 8వ సెంచరీ. ఇక లక్ష్యచేధనలో బట్లర్‌కి ఇది మూడో సెంచరీ. ఈ సెంచరీతో జోస్ బట్లర్.. కోహ్లీ రికార్డును బద్దలు కొట్టాడు. ఇప్పటిదాకా రన్ చేజింగ్‌లో విరాట్ కోహ్లీ(2), బెన్ స్టోక్స్(2) రెండేసి సెంచరీలు బాదేశారు. కానీ ఇప్పుడు జోస్ బట్లర్ మూడో సెంచరీ కొట్టి.. ఈ రికార్డు బద్దలు కొట్టాడు. జోస్ బట్లర్ పేలుడు ఇన్నింగ్స్‌తో రాజస్థాన్ జట్టు కేకేఆర్‌పై 224 పరుగుల లక్ష్యాన్ని చివరి బంతికి చేజ్ చేసింది. దీంతో రాజస్తాన్ రాయల్స్.. ఐపీఎల్‌లో రెండో భారీ స్కోరును చేజ్ చేయడం జరిగింది. ఆర్ఆర్ జట్టు తొలిసారిగా 2020లో పంజాబ్ కింగ్స్‌పై 224 పరుగుల లక్ష్యాన్ని చేధించిన విషయం తెలిసిందే.

# సిరాజ్ ప్లేస్ డౌటే..?



టీమిండియా ప్రధాన బౌలరైన మహ్మద్ సిరాజ్.. ఐపీఎల్‌లో పేలవ ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఐపీఎల్ 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తోన్న సిరాజ్.. ఇప్పుడు ఆ టీంకు పెద్ద భారంగా మారాడు. అతడి పేలవ ఫామ్‌కు గత మ్యాచ్ బెంచ్‌కే పరిమితమయ్యాడు. టీ20 ప్రపంచకప్ దగ్గర పడుతున్న సమయంలో.. ప్రస్తుతం అతడు కనబరుస్తోన్న ఆటతీరు.. టీమిండియాలో చోటుకే ఎసరు తీసుకొచ్చింది. ఐపీఎల్ 2024లో ఇప్పటిదాకా 6 మ్యాచ్‌లాడిన సిరాజ్.. 57 సగటుతో 4 వికెట్లు మాత్రమే తీయగలిగాడు. ఇలాంటి సమయంలో సిరాజ్ స్థానంలో టీ20 వరల్డ్‌కప్ జట్టులో మరో బౌలర్‌కు ఛాన్స్ ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది. మయాంక్ యాదవ్, అర్షదీప్ సింగ్‌లతో పాటు మరికొంతమంది యువ బౌలర్లు కూడా అద్భుత ప్రదర్శన కనబరుస్తుండటంతో సిరాజ్ ప్లేస్ డౌట్‌లానే ఉంది.ప్రస్తుతం మహ్మద్ సిరాజ్ తన ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. ప్రపంచకప్ రేసులో ఉన్న ఇతర బౌలర్లతో పోలిస్తే.. సిరాజ్‌కు కష్టమే. టీ20 ప్రపంచకప్ వెస్టిండీస్, అమెరికాలో జరగాల్సి ఉంది, ఆ పిచ్‌లు స్పిన్నర్లకు సాయం అందిస్తాయి. దీన్ని బట్టి చూస్తే భారత జట్టు 3 కంటే ఎక్కువ పేసర్లతో బరిలోకి దిగదు. ఇక నాలుగో ఎంపికగా హార్దిక్ పాండ్యా అందుబాటులో ఉండటంతో.. సిరాజ్ ప్లేస్ డౌటే.!



# ధోనీ నెక్స్ట్ సీజన్ ఆడటంపై మాజీ క్రికెటర్ ఆసక్తికర వ్యాఖ్యలు

చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ.. 2024 ఐపీఎల్ లో తన బ్యాటింగ్‌తో అభిమానులను ఆకట్టుకుంటున్నాడు. అయితే.. ఈ సీజన్ తనకు చివరిదని, తర్వాత సీజన్లు ఆడడంటూ ప్రచారం కొనసాగుతుంది. అందుకోసమే గ్రౌండ్ లో ఫ్యాన్స్ ను ఉత్సహపరిచేందుకే విధ్వంసకర బ్యాటింగ్ చేస్తున్నాడని కొందరు క్రికెట్ ఎక్స్?పర్ట్స్ అంటున్నారు. అయితే.. ఇద్దరు టీమిండియా మాజీ క్రికెటర్స్ ధోనీ, తర్వాత సీజన్లు ఆడుతాడని జోస్యం చెప్పారు. టీమిండియా మాజీ ఆటగాళ్లు సురేష్ రైనా, ఆర్పీ సింగ్ జియో సినిమా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. యాంకర్ వారిని %మీ% ధోనికి చివరి ఐపీఎల్ సీజన్ అవుతుందా అని అడిగాడు. దానికి వారు మాట్లాడుతూ.. ధోనికి ఇదే లాస్ట్ సీజన్ కాదు.. ఒకటి లేదా రెండు సీజన్లు ఆడతాడని చెప్పారు. ధోని ఐపీఎల్ భవిష్యత్తు గురించి జియో సినిమాలో చర్చ సందర్భంగా.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై ఆర్పీ సింగ్ మాట్లాడుతూ.. 'ఇది తన చివరి సీజన్ అని అనిపించడం లేదని చెప్పారు. రైనా ఏది ఆడుతాడంటే ఆడుతాడు అని ఆర్పీ సింగ్ మాట్లాడగా%ొ% సురేష్ రైనా మాట్లాడుతూ, ఆడతాడని అన్నారు. దీనిపై ఆర్పీ సింగ్ మళ్లీ బదులిస్తూ.. ఒక సీజన్ గురించి మాట్లాడితే రెండు సీజన్లు పాడైపోతాయని చెప్పారు. కాగా.. ఈ సీజన్ లో ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో ఎంఎస్ ధోనీ.. వరుసగా 3 సిక్సులు కొట్టి అభిమానుల హృదయాలను గెలుచుకున్నాడు. అంతేకాకుండా.. అతని ఫిట్ నెస్ ఏ మాత్రం తగ్గలేదని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరీ ముఖ్యంగా ఈ సీజన్ లో ఎక్కువ మంది ఫ్యాన్స్.. ధోనీని చూసేందుకు స్టేడియాలకు తరలివెళ్తున్నారు. ఇదే చివరి సీజన్ అంటున్న నేపథ్యంలో ధోనీ అభిమానులు క్యూ కడుతున్నారు. చూడాలి మరీ.. ధోనీ తర్వాతి సీజన్ పై ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడో..

## కేకేఆర్ మ్యాచ్‌లో చాహల్ చెత్త రికార్డు..!



ఐపీఎల్ 2024లో భాగంగా.. మంగళవారం కోల్‌కతా నైట్ రైడర్స్–రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో రాజస్థాన్.. 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అయితే.. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ ఐపీఎల్ చరిత్రలో ఓ చెత్త రికార్డును నమోదు చేశాడు. ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు ఇచ్చిన స్పిన్ బౌలర్‌గా చాహల్ నిలిచాడు. 2015లో ఆర్సీబీ తరుపున ఆడుతున్నప్పుడు ఎక్కువ పరుగులు ఇచ్చాడు. తాజాగా.. తన పాత రికార్డును తానే బద్దలుకొట్టుకున్నాడు. కేకేఆర్ తో మ్యాచ్ లో రాజస్థాన్ బౌలర్లలో చాహల్ అత్యధిక పరుగులు ఇచ్చాడు. చాహల్ తన నాలుగు ఓవర్లలో 54 పరుగులిచ్చి 1 వికెట్ తీశాడు. కాగా.. ఐపీఎల్ చరిత్రలో రాజస్థాన్ రాయల్స్ తరఫున అత్యధిక పరుగులు అందించిన స్పిన్ బౌలర్‌గా యుజ్వేంద్ర చాహల్ తన పేరును నమోదు చేసుకున్నాడు. చాహల్ ఐపీఎల్ లో అద్భుత స్పెల్ బౌలింగ్ చేయగల సత్త ఉంది. కానీ.. నిన్నటి మ్యాచ్ లో పరుగులు సమర్పించుకున్నాడు. అంతకుముందు 2011లో మొహాలీలో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో దివంగత క్రికెటర్ షేన్ వార్న్.. 50 పరుగులిచ్చి ఒక వికెట్ తీశాడు. ఇప్పుడు అతడిని చాహల్ అధిగమించాడు. ఇదిలా ఉంటే.. రాజస్థాన్ బౌలరల్లో అశ్విన్ తర్వాతి స్థానంలో ఉన్నాడు. నాలుగు ఓవర్ల స్పెల్‌లో వికెట్ పడకుండా 49 పరుగులు ఇచ్చాడు. మరోవైపు.. ఐపీఎల్‌లో 200 వికెట్లు తీయడానికి యుజ్వేంద్ర చాహల్ ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. ఐపీఎల్‌లో ఇప్పటివరకు చాహల్ 152 మ్యాచ్‌ల్లో 199 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్‌లో చరిత్ర సృష్టించడం కోసం కేవలం ఒక్క వికెట్ మాత్రమే కావాలి. ఐపీఎల్‌లో 200 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా చాహల్ నిలుస్తాడు. ప్రస్తుతం పర్పుల్ క్యాప్ రేసులో ముందంజలో ఉన్నాడు. ప్రస్తుత సీజన్‌లో 7 మ్యాచ్‌లు ఆడిన చాహల్.. 12 వికెట్లు తీశాడు.

## ఐపీఎల్‌లో డ్యూక్ బాల్‌ను ఉపయోగించాలి

ఐపీఎల్ 2024లో బ్యాటర్లు చెలరేగి ఆడుతున్నారు. బౌలర్ల కంటే బ్యాటర్ల డామినేషన్ ఎక్కువైంది. ఈ సీజన్ లో పలు జట్లు భారీ స్కోరులు నమోదు చేసిన సంగతి తెలిసిందే.. నిన్న కేకేఆర్–రాజస్థాన్ మధ్య కూడా భారీ స్కోరు నమోదైంది. ఇరు జట్లు 200కు పైగా పరుగులు చేశాయి. ఈ సీజన్ లో మొదటగా సన్‌రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో 549 పరుగులు నమోదయ్యాయి. అందులో 38 సిక్సర్లతో సహా 81 బౌండరీలు బాదారు. ఈ క్రమంలో.. కేకేఆర్ మెంటార్ గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐపీఎల్‌లో డ్యూక్ బాల్‌ను ఉపయోగించాలని గౌతమ్ గంభీర్ తెలిపారు. ఈ సీజన్ లో బౌలర్లకు పిచ్ సహకరించడం లేదని.. ఫ్లాట్ పిచ్, బంతిలో స్వింగ్ లేకపోవడంతో ఈ సీజన్‌లో బౌలర్లు దారుణంగా విఫలమవుతున్నారన్నారు. ఈ క్రమంలో.. క్రికెట్ బంతుల తయారీ కంపెనీని మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రస్తుతం ఐపీఎల్ మ్యాచ్‌లు కూకబుర్రా కంపెనీ తయారు చేసిన బంతులతో ఆడుతున్నారు. ఐపీఎల్‌లో కూకబుర్రకు బదులుగా డ్యూక్ కంపెనీ బాల్‌ను ఉపయోగించాలని గౌతం గంభీర్ పేర్కొన్నారు.పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న గౌతమ్ గంభీర్ మాట్లాడుతూ.. ఒక కంపెనీ 50 ఓవర్ల పాటు ఆడే బంతిని తయారు చేయలేకపోతే, ఆ కంపెనీకి బదులుగా వేరే కంపెనీ బంతితో ఆడవలసి ఉంటుంది. ఐపీఎల్ మ్యాచ్‌ల్లో కూకబుర్రా బంతులను మాత్రమే ఉపయోగించాల్సిన అవసరమేంటని ప్రశ్నించారు.

## శ్రేయాస్ అయ్యర్‌కు రూ.12 లక్షల జరిమానా

రాజస్తాన్ రాయల్స్‌పై ఓడి బాధలో ఉన్న కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)కు షాక్ తగిలింది. రాయల్స్‌పై స్లో ఓవర్ రేట్ నమోదు చేసినందుకు కేకేఆర్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌కు రూ. 12 లక్షల జరిమానా పడింది. ఈ మేరకు ఐపీఎల్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఐపీఎల్ 2024లో కేకేఆర్ స్లో ఓవర్ రేట్ నమోదు చేయడం ఇదే మొదటిసారి కాబట్టి అయ్యర్‌కు ఐపీఎల్ నిర్వాహకులు జరిమానాతో సరిపెట్టారు. ఐపీఎల్ 2024లో ఇప్పటికే ఢిల్లీ కెప్టెన్ రిషబ్ పంత్, గుజరాత్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్, రాజస్థాన్ సారథి సంజు శాంసన్‌కు జరిమానా పడింది.'రాజస్థాన్ రాయల్స్‌పై కోల్‌కతా నైట్ రైడర్స్ స్లో ఓవర్ రేట్ నమోదు చేసింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం ఈ సీజన్‌లో చేసిన కేకేఆర్ మొదటి నేరం ఇదే. కాబట్టి కేకేఆర్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌కు రూ. 12 లక్షల జరిమానా విధించబడింది' అని ఐపీఎల్ ఓ ప్రకటనలో పేర్కొంది. మ్యాచ్‌లు సజావుగా జరిగేలా మరియు షెడ్యూల్ చేసిన సమయంలో మ్యాచ్ పూర్తి కావడానికి ఐపీఎల్ నిబంధనలను అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ 2024లో కేకేఆర్ ఇప్పటివరకు ఆడిన ఆరు గేమ్‌లలో 4 విజయాలు సాధించి.. 8 పాయింట్లతో పట్టికలో రెండో స్థానంలో ఉంది. మిగిలిన 8 గేమ్‌లలో మరో నాలుగు గెలిస్తే ప్లే ఆఫ్స్ ఖాయం. కేకేఆర్ జోరు చూస్తే.. ప్లే ఆఫ్స్ చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం.. ఓ సీజన్‌లో మొదటిసారి స్లో ఓవర్ రేటు నమోదు చేస్తే టీమ్ కెప్టెన్‌కు రూ.12 లక్షల జరిమానా పడుతుంది. రెండోసారి రిపీట్ అయితే కెప్టెన్‌కు రూ.24 లక్షలు ఫైన్, జట్టులోని ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో ఆరు లక్షలు లేదా మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధిస్తారు. ఇక మూడోసారి ఇదే పునరావృతమైతే కెప్టెన్‌కు రూ.30 లక్షల జరిమానా, ఒక మ్యాచ్ నిషేధం విధించబడుతుంది. అంతేకాకుండా ఆటగాళ్లకు రూ.12 లక్షలు లేదా వారి మ్యాచ్ ఫీజులో 50 శాతం (ఏది తక్కువైతే అది) జరిమానా విధించబడుతుంది.

# ఒక్క సెంచరీ.. ఎన్ని రికార్డులు

ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా మంగళవారం నాడు జరిగిన మ్యాచ్ లో కలకత్తా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య రాజస్థాన్ రాయల్స్ చివరి వరకు పోరాడి విజయం సాధించింది. ఇకపోతే ఈ మ్యాచ్ లో కోల్కతా నైట్ రైడర్స్ తరఫున సునీల్ నరైన్ సెంచరీ చేయగా.. రాజస్థాన్ రాయల్స్ తరఫున బట్లర్ సెంచరీ సాధించాడు. ఇకపోతే కలకత్తా నైట్ రైడర్స్ కి మొదటి బ్యాటింగ్ చేయగా ఓపెనర్ గా వచ్చిన సునీల్ నరైన్ తన ఐపిఎల్ కెరీర్ లో మొదటి సెంచరీని సాధించాడు. ఈ ఒక్క సెంచరీతో సునీల్ నరైన్ అనేక రికార్డులను తన పేరిట నమోదు చేసుకున్నాడు. 17 ఏళ్ల ఐపీఎల్ హిస్టరీలో సరికొత్త రికార్డును కూడా క్రియేట్ చేశాడు ఈ వెస్టిండీస్ మాజీ ఆటగాడు. రాజస్థాన్ రాయల్స్ జరిగిన మ్యాచ్ లో ఓపెనర్ గా వచ్చి కేవలం 49 బంతుల్లో సెంచరీ సాధించాడు. మొత్తంగా చూస్తే 56 బంతుల్లో 109పరుగులు చేసి వెనుతిరిగాడు. అంతేకాదు ఈ మ్యాచ్ లో ఒక వికెట్ తీసుకోవడం, అలాగే ఒక క్యాచ్ కూడా పట్టుకున్నాడు. ఇలా ఇప్పటివరకు ఐపిఎల్ చరిత్రలో ఒక్క మ్యాచ్ లో అన్ని ఫీట్స్ ను సాధించిన మొదటి ఆటగాడుగా రికార్డు సృష్టించాడు ఇక అలాగే ఐదు వికెట్ల హాల్ తో పాటు సెంచరీ చేసిన మొదటి ఆడవాడిగా నిలిచాడు. 2013 ఐపీఎల్ సీజన్ లో పంజాబ్ కింగ్స్ పై హ్యాట్రిక్ వికెట్లు తీశాడు. అలాగే 2012 సీజన్లో అదే జట్టుపై ఐదు వికెట్లు తీసిన ఆటగాడిగా నిలిచాడు. ఇలా ఐపీఎల్ లో 100 వికెట్లతో పాటు సెంచరీ, 5 వికెట్ల హాల్ ఉండడంతో సరికొత్త రికార్డును సృష్టించాడు సునీల్ నరైన్. ఈయన ఐపిఎల్ లో ఇప్పటివరకు 170 వికెట్స్ పడగొట్టాడు. తాజాగా సెంచరీ చేయడంతో సునీల్ నరైన్ ఇన్ని రికార్డ్స్ ను సొంతం చేసుకున్నాడు. కాకపోతే ఈ మ్యాచ్ కలకత్తా ఓడిపోవడమే అతనికి బాధగా అనిపించింది. మ్యాచ్ ముగిసిన తర్వాత.. సునీల్ కు ఇవేమి ఆనందం ఇవ్వలేదని దానికి కారణం మ్యాచ్ గెలిచి ఉంటే అప్పుడు అవన్నీ బోనస్ గా ఉండేవని ఆయన తెలిపాడు. దీంతో నెటిజెన్స్ సునీల్ పై నువ్వు ఒక స్ఫూర్తిదాయక క్రీడాకారుడివి అంటూ ప్రశంసలు గుప్పిస్తున్నారు.



# ఆర్‌సీబీపై శ్రీకాంత్ సెటైర్లు!



ఐపీఎల్ 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) బౌలర్లు స్థాయికి తగ్గట్టుగా రాణించడం లేదు. ప్రతి మ్యాచ్‌లో భారీగా పరుగులు సమర్పించుకుంటున్నారు. ముఖ్యంగా చిన్నస్వామి స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్)తో జరిగిన మ్యాచ్‌లో భారీగా పరుగులు ఇచ్చారు. ఎంతలా అంటే ఆర్‌సీబీ బౌలింగ్‌ను ఊచకోత కోస్తూ.. ఎస్‌ఆర్‌హెచ్ బ్యాటర్లు 287 రన్స్ చేశారు. దాంతో ఆర్‌సీబీ బౌలింగ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆర్‌సీబీ బౌలింగ్‌పై భారత మాజీ క్రికెటర్ క్రిష్ణమాచారి శ్రీకాంత్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్‌సీబీ విజయం సాధించాలంటే 11 మంది బ్యాటర్లే ఉండాలని, విరాట్ కోహ్లీతో బౌలింగ్ చేయిస్తే ఉత్తమమని క్రిష్ణమాచారి శ్రీకాంత్ అభిప్రాయపడ్డారు. శ్రీకాంత్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ%ొ% 'రీస్ టోప్లీను బాదేశారు. లాకీ ఫెర్గూసన్‌ను కూడా హడలెత్తించారు. ఐపీఎల్‌లో ఈ ఇద్దరు పెద్దగా రాణించలేదు. కోల్‌కతా నుంచి బెంగళూరుకు ఫెర్గూసన్ వచ్చినా.. ప్రయోజనం లేకుండా పోయింది. ప్రస్తుతం విల్ జాక్స్ అత్యుత్తమ బౌలర్. బెంగళూరు 11 మంది బ్యాటర్లతో బరిలోకి దిగడం బెటర్. ఫాఫ్ డుప్లెసిస్ రెండు ఓవర్లు, కామెరూన్ గ్రీన్ 4 ఓవర్లు వేయాలి' అని అన్నారు. 'విరాట్ కోహ్లీ మంచి బౌలర్. రెగ్యులర్ బౌలర్ల కంటే అతడే తక్కువ పరుగులు ఇస్తాడని నేను భావిస్తున్నా. విరాట్ గతంలో బాగా బౌలింగ్ చేశాడు. కాబట్టి కోహ్లీ నాలుగు ఓవర్లు వేయాలి. చిన్నస్వామి స్టేడియంలో విరాట్‌ను చూస్తుంటే బాధేసింది. బంతి బౌండరీ, స్టాండ్స్‌లోకి వెళ్తుంటే వాటిని నిరాసక్తిగా చూస్తూ ఉండిపోయాడు. ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, అబ్దుల్ సమద్ తమ బౌలింగ్‌ను ఓ ఆటాడుకోవడంతో విరాట్ తట్టుకోలేకపోయాడు' అని క్రిష్ణమాచారి శ్రీకాంత్ చెప్పారు. ఐపీఎల్ 2024లో బెంగళూరు ఏడు మ్యాచులు ఆడి ఒక్క విజయంతో పట్టికలో అట్టడుగున ఉంది. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే.. ఇకపై ఆడే ప్రతి మ్యాచ్‌లోనూ బెంగళూరు విజయం సాధించాల్సిందే. ఒక్క మ్యాచ్ ఓడినా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com